నమస్తే తెలంగాణ

పెద్దపల్లి

వాతావరణం
గరిష్ఠం 30.5⁰
కనిష్ఠం 13.3⁰

బుధవారం 3, జనవరి 2018 | ntnews.com | ntpdpl.com | పేజీలు : 16




కలెక్టర్‌గా దేవసేన

..16లో

- జనగామ నుంచి జిల్లాకు..
- ఇన్‌చార్జి కలెక్టర్‌గా ఆర్వీకర్ణన్ బాధ్యతలు స్వీకరించిన మూడు రోజులకే మార్పు
- తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు
- ఉమ్మడి జిల్లాలో పనిచేసిన అనుభవం
- జిల్లాకు కలిసివచ్చే అంశం

జిల్లా కలెక్టర్‌గా దేవసేనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జనగామ కలెక్టర్‌గా ఉన్న ఆమె బదిలీపై ఇక్కడికి రానున్నది. గత ఇన్‌చార్జి కలెక్టర్ ఉద్యోగ విరమణతో మరో జిల్లా కలెక్టర్‌కు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించిన మూడు రోజులకే సర్కారు మార్పు చేసింది. అయితే ఉమ్మడి జిల్లాలో జేసీగా పనిచేసిన అనుభవం ఉన్న దేవసేన జిల్లాకు రావడం కలిసిరానుంది.

- పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ



- జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్ట్ భూసేకరణ పూర్తి
- ఫలించిన ప్రజాప్రతినిధులు, అధికారుల కృషి
- అన్నారం, సుందిళ్ల పనులతోపాటు 6,7 ప్యాకేజీలకు భూములు
- మొత్తంగా 2014 ఎకరాల సేకరణ
- 1717ఎకరాల పట్టా, 296ఎకరాల ప్రభుత్వ స్థలాలు
- పనులు మరింత వేగవంతం

మంథని మండలం సిరిపురంలో ముమ్మరంగా జరుగుతున్న అన్నారం పంప్‌హౌస్

లైన్ క్లియర్

రాష్ట్రంలోని కోటి ఎకరాలకు నీరందించడమే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రధాన సమస్య తొలిగిపోయింది. జిల్లాలోని అన్నారం పంప్‌హౌస్, సుందిళ్ల బ్యారేజీ, పంప్‌హౌస్‌తోపాటు ఆరు, ఏడు ప్యాకేజీలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ తాజాగా పూర్తయింది. మొత్తం 2014 ఎకరాల లక్ష్యంకాగా, మొదట కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఎప్పటికప్పుడు పరిహారం చెల్లిస్తూ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు చేసిన కృషి ఫలించి, లైన్ క్లియర్ అయింది. ఇక ప్రాజెక్టు పనులు మరింత వేగవంతం కానుండగా, సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. - పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ

7

నూతన వరి వంగడాలతో ఎంతో మేలు



మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

16

- అన్నింటినీ తట్టుకునే విధంగా తయారీ
- భారతీయ వరి పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు
- కిష్టంపేటలో సత్యనారాయణ వ్యవసాయ క్షేత్రంలో 19 రకాల విత్తనాల ప్రదర్శన
- త్వరలోనే తెలుగు రాష్ట్రాల్లో పర్యటించనున్నట్లు వెల్లడి

ఎగువన తోడేస్తున్నరు!

- ఎస్సారెస్పీ నీటి సరఫరాపై పర్యవేక్షణలోపం
- కాకతీయ కాలువ వెంట మోటార్ల వినియోగం
- అక్కడక్కడా నీటి మళ్లింపు
- నేటికి దిగువకు చేరని నీరు
- కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల రైతుల్లో ఆందోళన
- ఎమ్మెల్యేలు గంగుల, మనోహర్‌రెడ్డి అప్రమత్తం
- విషయం మంత్రి ఈటల దృష్టికి.. సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి
- ఎవరి వాటా వాళ్లకు వచ్చేలా చూడాలి : కమలాకర్

13



నెట్‌హౌస్‌లు వస్తున్నయ్..!

.. వివరాలు 9లో

- రైతన్నకు మరింత ప్రోత్సాహకంగా ప్రభుత్వం నిర్ణయం
- పాలీహౌస్‌తో పోల్చితే తక్కువ ధరకే అందజేత
- అందుబాటులోకి వస్తే మరింత మందికి ప్రయోజనం
- 2,025 చ.మీ నెట్‌హౌస్‌కు ₹8.50 లక్షలు
- బీసీలకు 75, ఎస్సీ, ఎస్టీలకు 95 శాతం సబ్సిడీ
- జిల్లాలో ఐదు హెక్టార్ల నెట్‌హౌస్‌ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

ఆది నుంచీ రైతన్నకు అన్నింటా వెన్నుదన్నుగా నిలుస్తున్న రాష్ట్ర సర్కారు, తాజాగా ఉద్యాన పంటలకు ప్రోత్సాహకంగా మరో నిర్ణయం తీసుకున్నది. ఇతర రాష్ర్టాల్లో సత్ఫలితాలిస్తున్న నెట్‌హౌస్‌లను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నది. రాష్ట్రంలో ఇప్పటికే అమల్లో ఉన్న పాలీ హౌస్‌తో పోల్చితే మరింత ఎక్కువ మంది రైతులకు ప్రయోజనకరంగా ఉండడంతోపాటు తక్కువ ఖర్చుకే అందుబాటులోకి రానుంది. ఇందులో ఎస్సీ, ఎస్టీ 95శాతం, బీసీలకు 75శాతంపై సబ్సిడీపై వర్తించనుండగా, రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నది.

- కమాన్‌పూర్

మరణదండన!

7

- తల్లి చేతిలో సైకో కొడుకు హతం
- తాగివచ్చి నిత్యం వేధింపులు
- మాతృమూర్తితోనూ అసభ్యకరంగా ప్రవర్తన
- తాళలేక రోకలితో మోది హత్య



దినేష్ (ఫైల్)

పెద్దపల్లి

ntnews.com ntpdpl.com

భూ రికార్డుల ప్రక్షాళన ప్రత్యేక సభలు



దుబ్బపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ధర్మారం : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం భూ రికార్డుల ప్రక్షాళన ప్రత్యేక గ్రామసభలు జరిగాయి. ఇందులో కమ్మర్‌ఖాన్‌పేట, నర్సింగాపూర్ గ్రామాల్లో తహసీల్దార్ కేవై ప్రసాద్ ఆధ్వర్యంలో, పైడిచింతలపల్లి, కానంపల్లి గ్రామాల్లో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రసాద్ ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ, భూ రికార్డుల ప్రక్షాళన సందర్భంగా ఏమైనా అభ్యంతరాలుంటే రైతుల నుంచి స్వీకరించడం జరుతుందన్నారు. ఈ నెల 26 లోపు భూ రికార్డులను ప్రక్షాళన చేస్తామని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాక మల్లేశ్వరి, సర్పంచులు గుడివెనుక లక్ష్మి, బంగారు భాగ్యలక్ష్మి, బద్దం సంతోష్‌రెడ్డి, ఐత స్వర్ణలత, ఎంపీటీసీలు లావుడియా కళమ్మ, నోముల పుష్పలత, కమ్మర్‌ఖాన్‌పేట ఉప సర్పంచ్ గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల సభ్యుడు పాక వెంకటేశం, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు గుజ్జుల గంగారెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నాయకులు నోముల వెంకట రెడ్డి, గుండ సత్యనారాయణ రెడ్డి, గుండేటి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్ : మండలంలోని చిన్నబొంకూర్ పంచాయతీ పరిధిలోని రెబ్బల్ దేవుపల్లిలో తహసీల్దార్ రజిత, మండలంలోని ఐతరాజ్‌పల్లి పంచాయతీ పరిధిలోని దుబ్బపల్లిలో నయాబ్ తహసీల్దార్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తప్పుల సవరణ, విరాసత్, ఆన్‌లైన్‌లో పేర్ల నమోదు, సర్వే నంబర్లు, ఖాతా నంబర్లలో తప్పుల సవరణ తదితర అంశాలపై నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రజిత మాట్లాడుతూ.. వివిధ సమస్యలతో వచ్చిన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇంకా భూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇక్కడ సర్పంచ్‌లు న్యాలకొండ రాజేశ్వరి, కల్వల లావణ్య, ఎంపీటీసీ దీకొండ భూమేశ్, ఆర్ఐ రవీందర్, వీఆర్వోలు రాంరెడ్డి, కృష రైతులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఎలిగేడు : మండలంలోని నర్సాపూర్, లోకపేట గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. నర్సాపూర్‌లో తహసీల్దార్ సురేశ్ ఆధ్వర్యంలో దాదాపు 500లకు పైగా ఆన్‌లైన్ 1బీ, ఆన్‌లైన్ పహణీలను గ్రామ పంచాయతీ బోర్డుపై ప్రదర్శించారు. లోకపేటలో 436 ఆన్‌లైన్ 1బీ, ఆన్‌లైన్ పహణీలతో పాటు 3 అభ్యంతరాలను నయాబ్ తహసీల్దార్ వి. శ్రీనివాస్ స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచులు రాసూరి దేవపాల, ఒద్ది ప్రసాదరావు, ఉప సర్పంచ్ వెంకటేశ్ గౌడ్, ఎంపీటీసీలు రామిడి వెంకట్రామిరెడ్డి, కాంపెల్లి విజయ ప్రభాకర్, ఆర్ఐ అమ్జద్, వీఆర్ఓలు వెంకట్రావ్, ప్రసాద్, తిరుపతి, సురేశ్, వీఆర్ఏలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

ఓదెల : మండలంలో మడక, నాంసానిపల్లి, ఇందుర్తి, కొమిర గ్రామాల్లో భూ రికార్డుల గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో 1-బీ పత్రులు ప్రదర్శించి, అభ్యంతాలు స్వీకరించారు. ఇక్కడ నయాబ్ తహసీల్దార్ వసంతరావు, వైస్ ఎంపీపీ పోతుగంటి రాజగౌడ్, సర్పంచ్‌లు గట్టమ్మ, రేణుకాదేవి, మహేందర్‌రెడ్డి, ధనలక్ష్మి, ఎంపీటీసీ రాపోలు హన్మంతరావు, గిర్దావర్లు ఉమాపతి, వెంకట్రాజం, వీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.



ఓదెలలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

శ్మశాన వాటికకు స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

ఓదెల : మండల కేంద్రంలో శ్మశాన వాటిక నిర్మాణానికి మంగళవారం తహసీల్దార్ శ్రీనివాసరావు స్థలాన్ని పరిశీలించారు. ఊరు చివరన పొత్కపల్లి రోడ్డుకు అనుకుని ఉన్న తన పట్టా భూమిని విరాళంగా ఇస్తానని తెల్పడంతో, ఆ భూమిని తహసీల్దార్ పరిశీలించారు. ఇక్కడ ఉపాధి హామీలో శ్మశాన వాటికను నిర్మించడానికి కృషి చేస్తామని స్థానిక సర్పంచ్ ఆకుల మహేందర్ తెలిపారు.

గాంధీ విగ్రహం ధ్వంసం హేయమైన చర్య

ఎలిగేడు : జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని తొలి జాతీయ యువజన అవార్డు గ్రహీత కొండా రవి యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గంభీరావుపేట మండలం గజసింగవరంలో మద్యం మత్తులో కొందరు గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రవియాదవ్ కోరారు.

రేపటి నుంచి జయంతోత్సవాలు

పెద్దపల్లి టౌన్ : జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో రేపటి నుంచి స్వామి వివేకానంద 155వ జయంతోత్సవాలను గాయత్రి విద్యాసంస్థలు, నేషనల్ యూత్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, యాదవరాజులు తెలిపారు. యువజన వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో 'జాతి నిర్మాణంలో యువత' అనే అంశంపై సభ నిర్వహిస్తామన్నారు. ఇందులో ప్రముఖ గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ సేలం నంజుండయ్య సుబ్బారావు పాల్గొననున్నట్లు తెలిపారు.

కనీస వేతనం కోసం వినతి

కలెక్టరేట్ : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్స్‌కు నెలకు కనీస వేతనం రూ. 9 వేలు చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బండారి వసంత మంగళవారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు వినతిపత్రంలో కోరారు. ఇక్కడ తెలంగాణ మధ్యాహ్నభోజన వర్కర్స్ యూనియన్ నాయకులు పూసాల సంపత్, అంగడాల వెంకటేశ్, కట్కూరి స్వరూప, కల్వల పద్మ, కత్తెరమల్ల రాజలింగు, కొలిపాక స్వప్న, మారెం స్వరూప, తిరుపతి, ఎల్లమ్మ, మల్లీశ్వరి, తిరుపతి తదితరులున్నారు.

గ్రామాధ్యక్షుల ఎన్నిక



గాండ్ల స్వామి



కోల శ్రావణ్

ధర్మారం : మండలంలోని నర్సింహులపల్లి, పత్తిపాక గ్రామాల్లో మంగళవారం మున్నూరు కాపు సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ గ్రామాలలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్సింహులపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా గాండ్ల స్వామి ఎన్నికైనారు. పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షుడిగా కోల శ్రావణ్ ఎన్నికయ్యారు.

ఏబీవీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

పెద్దపల్లిటౌన్ : జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వరాలయంలో మంగళవారం ఏబీవీపీ పెద్దపల్లి శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మడుపు శ్రీధర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రానున్న రోజుల్లో ఏబీవీపీ కార్యకలాపాలను విస్తృతం చేయాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. అందుకు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ నగర అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, నగర కార్యదర్శి అడప సాగర్, ఉపాధ్యక్షుడు అనిల్ రాజ్, అన్వేశ్, రమేశ్, వెంకటేశ్, సంయుక్త కార్యదర్శులు తిరుమలేశ్, శ్రావన్, నవీన్, రామాంజనేయులు, తదితరులున్నారు.

టార్పాలిన్ కవర్లు మాయం

■ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

ఎలిగేడు : ఖరీఫ్‌లో వరి ధాన్యం కొనుగోళ్లు చేసేందుకు సివిల్ సప్లయ్ శాఖ ద్వారా ఎలిగేడు మండలానికి సరఫరా చేసిన 50 టార్పాలిన్ కవర్లు మాయమైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రంలోని టీసీర్స్ కార్యాలయంలోని ఓ గదిలో వాటిని భద్రపరిచారు. ఆ తర్వాత టీసీర్స్ అధికారులు, సిబ్బంది సమ్మెలోకి వెళ్లారు. ఈ క్రమంలో కార్యాలయానికి తాళం ఉండగా, గుర్తు తెలియని వ్యక్తులు టార్పాలిన్ కవర్లు భద్రపర్చిన గది వెంటిలేటర్(కిటికి)లో నుంచి గత నెల చివరి వారంలో 50 టార్పాలిన్ కవర్లు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. సివిల్ సప్లయ్ శాఖ మండలానికి 66 టార్పాలిన్ కవర్లు సరఫరా చేయగా, అందులో 50 కవర్లు చోరీకి గురైనట్లు ఏపీఎం గీత గుర్తించారు. ఈ విషయంపై ఇన్‌చార్జి డీఆర్‌డీఓ ప్రేమ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆదేశాల మేరకు జూలపల్లి పోలీస్‌స్టేషన్‌లో డిసెంబర్ 22న ఏపీఎం ఫిర్యాదు చేశారు. కాగా, దీనిపై దర్యాప్తు కొనసాగుతున్నది.

సినిమాలు

పెద్దపల్లి

శ్రీనివాస	ఎంసీఏ
సంగీత	హలో

గోదావరిఖని

రాజేశ్	మహానుభావుడు
శ్రీనివాస	టైగర్
న్యూ అశోక	ఎంసీఏ
ఊర్వశి	హలో

కమాన్‌పూర్

వెంకటేశ్వర	హలో

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



ఎలిగేడులో గ్రామసభ నిర్వహిస్తున్న సర్పంచ్, అధికారులు



జూలపల్లిలో మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటయ్య

ఎలిగేడు : గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతుగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. సుల్తాన్‌పూర్, బురహాన్‌మియాపేట, ఎలిగేడు, నర్సాపూర్, శివపల్లి గ్రామాల్లో మంగళవారం అధికారులు సాధారణ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా 2017-18 గ్రామ పంచాయతీల ఆదాయ-వ్యయాలు, గ్రామాలాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, నీటి నిర్వహణ, పారిశుద్ధ్యం, ప్రజలకు కనీస వసతుల కల్పన, ప్రజారోగ్యం తదితర అంశాలపై చర్చించారు. పలు అభివృద్ధి పనులపై గ్రామసభల్లో తీర్మానం చేసి ఆమోదించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుగోపాల్‌రావు, సర్పంచులు పెద్ది అనిత సమ్మయ్య, గోదెల మంగ శ్రీనివాస్‌రెడ్డి, మండిగ రాజనర్సయ్య, రాసూరి దేవపాల, చింతకుంట శ్యామ్ సుందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి : జూలపల్లి, వడ్కాపూర్, తేలుకుంట గ్రామాల్లో మంగళవారం పంచాయతీ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మూడు నెలల ఆదాయ వ్యయాలు ప్రజలకు చదివి విన్పించారు. తాగునీరు, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, మురుగు కాల్వలు, శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు తదితర వసతుల గురించి చర్చించి తీర్మానాలు చేశారు. మండల కేంద్రంలో సర్పంచ్ రూ. 36 లక్షల నిధులు దుర్వినియోగం చేశాడనీ, వాస్తవాలు బహిర్గతం చేయాలని గ్రామస్తులు కొంతమంది డిమాండ్ చేశారు. ఇక్కడ సర్పంచ్‌లు కొంజర్ల వెంకటయ్య, కనకట్ల కళ, గొడిశెల రవి, కార్యదర్శులు లచ్చయ్య, శరత్, అంజయ్య, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల శ్రమదానం

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ : పెద్దపల్లి బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఐదు రోజులుగా మండలంలోని పెద్దబొంకూర్ గ్రామంలో శ్రమదానం చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం గ్రామ ప్రజలకు ఇంటి పరిసరాలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్కరోజు స్వచ్ఛభారత్‌లో పాల్గొని గ్రామాలను సీజనల్ వ్యాధులకు దూరంగా ఉంచాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ శీతాకాలం శిబిరంలో భాగంగా ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రజాప్రతినిధుల సూచనల మేరకు గ్రామంలోని వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోత్తంరెడ్డి, ఎంపీటీసీ కారుపాకల సంపత్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పీఓ నరహరి, గ్రామ సామాజిక కార్యకర్తలుశోభ, సౌజన్య అధ్యాపకులు సంతోశ్‌రెడ్డి, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.



శమదానం చేస్తున్న ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థులు

ఉన్నత లక్ష్యంతో జీవితాన్ని చక్కదిద్దుకోవాలి

- రఘువీర్‌సింగ్ సేవలు అభినందనీయం
- ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు
- 'నేనున్నా' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మధ్యాహ్న భోజనం ప్రారంభం



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న భానుప్రసాద్‌రావు

జూలపల్లి : విద్యార్థులు ఇప్పటి నుంచి ఉన్నత లక్ష్యం ఎంచుకుని జీవితాన్ని చక్కదిద్దుకోవాలని ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 300 మంది విద్యార్థులకు 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు జీ. రఘువీర్‌సింగ్ ఆధ్వర్యంలో ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, మంగళవారం ఎమ్మెల్సీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భానుప్రసాద్ రావు మాట్లాడుతూ.. పదేళ్ల నుంచి రఘువీర్‌సింగ్ నిస్వార్థంగా సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థికి ఇంటర్ విద్య జీవితాన్ని మలుపు తిప్పే దశ అనీ, మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని పోరాట పటిమతో ముందుకు సాగాలన్నారు. మండల కేంద్రంలో డబుల్ రోడ్డుకిరువైపులా మురుగు కాల్వలు నిర్మించడానికి నిధులు మంజూరు చేయించాలని సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య కోరగా, ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు. ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో రూ. 2.25 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం పనులు పరిశీలించిన భానుప్రసాద్‌రావు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

మానవీయకోణంలోనే సేవా కార్యక్రమాలు..

మండల వ్యాప్తంగా 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పదేండ్ల నుంచి పేదలు, విద్యార్థులకు మానవీయ కోణంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉన్నదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ పేర్కొన్నారు. జూలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు భోజనం ఏర్పాటుకు రెండు నెలలు రూ. 3 లక్షల 60 వేలు ఖర్చు చేస్తున్నానని తెలిపారు. పెద్దాపూర్ ఆదర్శ పాఠశాల ఇంటర్ విద్యార్థులకు మూడు నెలల నుంచి ఉచిత భోజనం పెడుతామని చెప్పారు. మంథని నియోజకవర్గం వ్యాప్తంగా 3800 మంది కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే పుట్ట మధు పట్టుదలతో ఉచిత మధ్యాహ్న భోజనం పెట్టడం అభినందనీయమన్నారు. మండల కేంద్రంలో కొత్త నిర్మించనున్న గ్రంథాలయ శాఖకు వెంకట్రామ్‌రెడ్డి పేరు పెట్టి, ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రీతిరఘువీర్‌సింగ్, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంఈఓ గంగాధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఉదయ్‌కుమార్, నాయకులు పొట్టాల మల్లేశం, విశారపు వెంకటేశం, పల్లె రాములు, లోక రవీందర్ రెడ్డి, శాతళ్ల కాంతయ్య, దుగ్యాల శ్యాంరావు, సూరిశెట్టి రాజేశం, కంది చుక్కరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కళాశాల పనులు పరిశీలిస్తున్న భానుప్రసాద్‌రావు, రఘువీర్ సింగ్

సమస్యల పరిష్కారానికి హామీ



మంత్రి హరీశ్ రావుతో సెక్యూరిటీ ఉద్యోగులు

సుల్తానాబాద్ : మార్కెటింగ్ శాఖ సెక్యూరిటీ గార్డులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భారీ నీటి పారుదల, మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చినట్లు సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డులు సలీం, జూపాక స్వామి పేర్కొన్నారు. మంగళవారం కొత్త సంవత్సరం సందర్భంగా మంత్రిని హైదరాబాద్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సెక్యూరిటీ గార్డులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇచ్చిన వినతిపత్రంపై ఆయన వెంటనే స్పందించి, తమ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాజు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీం, ఉపాధ్యక్షుడు మల్లేశం, కోశాధికారి గజూపాక కుమారస్వామి, నాయకులు పి.అంకూష్, గరిగట్టి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

'నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి'

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ : మెడికల్ కౌన్సిల్ (ఎంసీఐ)ను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ వైద్య కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ మంగళవారం పెద్దపల్లి ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య సేవలను 12 గంటల పాటు నిలిపివేశారు. అనంతరం పెద్దపల్లి ఆర్డీఓ అశోక్‌కుమార్‌ను కలిసి సమస్యను వివరించిన ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మల్లేశంతో పాటు సీనియర్ డాక్టర్లు వెంకటేశ్వర్‌రావు, లక్ష్మణ్‌రావు వినతి పత్రం అందజేశారు. వీరి వెంట పెద్దపల్లి ప్రైవేటు డాక్టర్ల బృందం ఉంది.

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

- పోపా జిల్లా కన్వీనర్ మాటేటి శంకర్



మాట్లాడుతున్న పోపా నాయకులు

పెద్దపల్లిటౌన్ : పద్మశాలీలు రాజకీయంగా ఎదుగడానికి ప్రయత్నం చేయాలని పద్మశాలీ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(పోపా) జిల్లా కన్వీనర్ మాటేటి శంకర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకుల సమావేశంలో పోపా జిల్లా కన్వీనర్ శంకర్ పాల్గొని మాట్లాడారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదుగాలని, దానికి మొదటగా ప్రతి ఒక్కరూ విద్యావంతులై ఉండాలన్నారు. ఇక్కడ నాయకులు సిరిమల్ల జయరాములు, బండారి రాయమల్లు, అనుమ రాజమల్లు, బూర్ల లక్ష్మీనారాయణ, దాసి సురేందర్, డీవీఎస్ మూర్తి, పులి హన్మండ్లు, స్వతంత్రకుమార్, బూర్ల దామోదర్, మాటేటి శ్రీనివాస్, గుండేటి ప్రభాకర్ తదితరులున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ బ్రహ్మయ్య తదితరులు

ధర్మారం : మండల కేంద్రంలో ప్రియ పాల డెయిరీ క్యాలెండర్‌ను స్థానిక జడ్పీడీసీ నారా బ్రహ్మయ్య ఆవిష్కరించారు. అంతకు ముందు పాల పదార్థాల పార్లర్‌ను ఆయన ప్రారంభించారు. దీనిని వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డెయిరీ నిర్వాహకుడు కోసరి మహేందర్, టీఆర్ఎస్ నేత పూస్కూరు జితేందర్ రావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కాడె సూర్యనారాయణ, తదితరులున్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసన్ బాధ్యతల స్వీకరణ



మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్

పెద్దపల్లిటౌన్ : పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్‌గా గంజ్ శ్రీనివాసన్ మంగళవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. మిర్యాలగూడ మున్సిపాల్టీలో మేనేజర్‌గా పని చేస్తున్న శ్రీనివాసన్ పదోన్నతిపై పెద్దపల్లికి బదిలీ కాగా, పెద్దపల్లిలో కమిషనర్‌గా పని చేస్తున్న సత్యనారాయణను బదిలీ చేస్తూ వెకెన్సీ రిజర్వ్‌లో ఉంచారు. ఈ క్రమంలో బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసన్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

మహాగర్జన విజయవంతం చేయాలి

ఎలిగేడు : చలో శంషాబాద్ పేరిట జనవరి 5న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మత్స్యకార మహాగర్జన సభను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల నాయకులు సబ్బు లచ్చయ్య, మల్లయ్య, సంజీవ్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం 'మహార్జన' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్స్యకార సంక్షేమానికి తీసుకోవాల్సిన పలు విషయాలపైనే ఈ మహాగర్జన సభ జరుగనుందని, దీని ద్వారా ప్రభుత్వానికి తమ న్యాయమైన డిమాండ్లను వివరించనున్నట్లు వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సీఐ క్రాంతికుమార్‌కు సన్మానం

సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణానికి చెందిన వడ్లూరి క్రాంతికుమార్ ఎస్ఐ నుంచి సీఐగా పదోన్నతి పొందడంపై నాయీబ్రహ్మణ సంఘం నాయకులు మంగళవారం సుల్తానాబాద్‌లో ఆయన్ను ఘనంగా సన్మానించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి ఎస్ఐగా పనిచేస్తున్న వడ్లూరి క్రాంతికుమార్, సీఐగా పదోన్నతి లభించడంపై స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముత్యాల శ్రీనివాస్, శ్రీరాములు, శివకుమార్, ఒజ్జ సతీశ్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



క్రాంతికుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

లక్ష్మీనృసింహస్వామికి ప్రత్యేక పూజలు



శ్రీలక్ష్మీనృసింహస్వామి వారిసేవలో పాల్గొన్న భక్తులు

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ : మండలంలోని అందుగులపల్లి పరిధి దేవునిపల్లిలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో మంగళవారం పౌర్ణమి పురస్కరించుకుని ఆలయ అర్చకులు పంచామృతాభిషేకం చేశారు. కరీంనగర్, గోదావరిఖని, మంథని, పెద్దపల్లి పట్టణాల పరిసరాల నుంచి పెద్ద సంఖ్యల్లో భక్తులు పాల్గొని అర్చనలు, అభిషేకాలను జరిపించుకున్నారు. అనంతరం భక్తులు సామూహిక హోమం నిర్వహించి, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అర్చకులు కొండపాక లక్ష్మీనరసింహచారి మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యార్థం దేవాలయంలో నవగ్రహాల మంటపం, నాగమిథున మండపం ప్రతిష్ఠాపనకు ఈ నెల 17న సంకల్ప కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

సాంకేతిక సమస్యలతో మొదటి విడతలో ఇబ్బంది

- రెండో విడుత 8 లేదా 9న
- ఎస్సారెస్పీ ఈఈ సతీశ్ కుమార్



కేక్‌కట్ చేస్తున్న ఎస్సారెస్పీ ఈఈ సతీశ్‌కుమార్

సుల్తానాబాద్ : యాసంగికి నీటిని అందించడంలో మొదటి విడతలో సాంకేతిక సమస్యలతో కొంత ఇబ్బంది ఏర్పడిన రెండో విడుతలో కాల్వ చివరి వరకు నీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్సారెస్పీ ఈఈ సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సుల్తానాబాద్ ఎస్సారెస్పీ క్యాంప్‌లో కొత్త సంవత్సరం వేడుకలను నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రెండో విడుతలో భాగంగా ఈ నెల 8లేదా 9న నీటిని విడుదల చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. కాల్వ చివరి వరకు నీరందించే విషయంలో భాగంగా చిన్న మార్పును చేసినట్లు తెలిపారు. డీ-86 కాలువకు నాలుగు రోజుల పాటు, మరో నాలుగు రోజులు డీ-83 కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తామని తెలిపారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలన్నారు. రైతులు నీటి చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జేఈ కిరణ్‌కుమార్, ఏఈ ప్రవీన్‌రాజ్, శివరాజ్, టెక్నికల్ ఆఫీసర్ రమేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

జూలపల్లి : మహారాష్ట్రలో సోమవారం 'శౌర్యదివస్' వేడుకల్లో దాడులకు పాల్పడిన దుండగులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, మంగళవారం దళిత సంఘాల నాయకులు మండల కేంద్రంలో తహసీల్దార్ పద్మావతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దళితులపై దాడులు జరగకుండా ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. దాడులు చేసిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. ఇక్కడ నాయకులు మానుమండ్ల శ్రీనివాస్, మామిడిపెల్లి కాంతయ్య, మల్లారపు హన్మంతు, మల్లారపు చిన్న మల్లేశం, దుర్గాస్వామి, చంద్రమౌళి, అమరగాని సాయి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Find the value of 13_{c_r}?



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

10th Class MATHS SPECIAL

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots\cdots nc_rx^{x-2}\cdot a^2 + \cdots + n_{c_n}a^2$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots c_n$

→ $T_{r+1} = n_{c_r}x^{n-r}a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots + (-1)^r x^r + \ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots + (-1)^r (r+1)x^r \ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots (r+1)x^2 + \ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)^{\frac{p}{q}} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots \frac{(-1)^r p(p-q)}{r!}\ldots\frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\infty$

(iii) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots.\infty$

(iv) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots. + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots\infty$

2 Marks

1) If 22 $_{cr}$ is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13 $_{cr}$

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $^{n}C_{\frac{n}{2}}$]

i.e., 22 c = 22$_{cr}$

$\frac{22^{11}}{2_1}$

22 c$_{11}$ = 22 $_{cr}$

$[n_{c_r} = n_{c_s}\ then\ [r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times12^6}{2_1\times1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)^{\frac{-2}{3}}$ is valid

Sol: - Given $(2+3x)^{\frac{-2}{3}} = 2^{\frac{-2}{3}}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

$\therefore \left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3}, \frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{l_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_9 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_9 + C_1x + C_2x^2 + \ldots + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \ldots\ldots + C_n2^n$

$\therefore C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots + 2nC_n = 3^n$



7) If $(1 + x + x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots + a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots + a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots + a_{2n} \ldots\ldots\ldots (2)$

Put $x = -1$ in equation (1) we get

$1 = a_u - a_1 - a_3 + \ldots + a_{2n} \ldots\ldots (3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots + a_{2n})$

$\therefore a_0 + a_2 + \cdots + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when 2 $\cdot$ ^{2013} is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503}\cdot 2$

$= (17-1)^n \cdot 2$ where n = 503

$= ({}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1}\,17\text{-}1).2$

$= 2[{}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2} - \ldots\ldots + {}^nC_{n-1}\,17^?)\text{-}2$

$= 17[2({}^nC_0\cdot17^{n-1} - {}^nC_1\,17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1}\,17)] - 2$

= 17q -2 where q is integer

= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15

∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{Cr} Now the coefficient of $(2r+4)^{th}$ term 21 C_{2r} + 3.Now the coefficient of $(3r+4)^{th}$ term 21 C_{3r} +3 given coefficient are casual

→ $^{21}C_{22}$ = 21 C_{3r} + 3

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^3} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots.$ .... ∞

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \rightarrow x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots(1+x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1 - \frac{2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

$\rightarrow 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\rightarrow 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\rightarrow 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \rightarrow x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\rightarrow (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \rightarrow 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\rightarrow x^2 + 2x = \frac{5}{3} - 1 \rightarrow x^2 + 2x = \frac{2}{3}$

$\rightarrow 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\rightarrow x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-D}{q}}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r, a_2 = {}^nC_r, a_3 = {}^nC_{r+1}, a_4 = C_{r+2}$

LHS = $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} = \frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S = $\frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nC_{r+1}}{{}^nC_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2nd and 4th terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r\,a^{n-r}x^x$

2nd term = $T_2 = T_{1+1} = {}^nC_1\,a^{(n-1)}x^x = 240$ ....(1)

3rd term = $T_3 = T_{2+1} = {}^nC_2\,(a)^{n-2}(x)^2 = 720$ ....(2)

4th term = $T_4 = T_{3-1} = {}^nC_3\,(a)^{n-3}(x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \rightarrow \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\rightarrow \frac{n-1}{2} \times a^{-1} \times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\rightarrow \frac{x}{a} = \frac{6}{n-1} \ldots (iv).\ \frac{{}^nC_r}{{}^nC_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3} \times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right] \times \left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \ldots\ldots (v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{s}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv)\ \frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \ldots (vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\quad\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of rth , (r+1)th and (r+2)rd term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

17. సర్కారియా కమిషన్
- కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వ ర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ర్టాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం
- 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ర్టాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్‌రాష్ట్ర మండలి
- నిబంధన 263 ప్రకారం అంతర్‌రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ర్టాల మధ్య సమన్వా యం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం
- ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూ లన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.


For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?



ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా



2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం
- లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
- కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
  1) క్యాబినెట్ మంత్రులు
  2) డిప్యూటీ మంత్రులు
  3) స్టేట్ మంత్రులు

3. మంత్రిమండలి అర్హతలు
- మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
  1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
  2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?
- పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమై నదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాం గం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?
- సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు
- పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
  1) ఫిబ్రవరి-మార్చి – బడ్జెట్ సమావేశాలు
  2) నవంబర్-డిసెంబర్ – శీతాకాల సమావేశాలు
  3) జూలై-ఆగస్టు – వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్
- స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93–97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం
- నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజే స్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ట సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం
- ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్ద రిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు
- లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
  3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.
  2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి. లేదా
  3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
  4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్
- దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచే స్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబ డతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL Sr. CIVICS

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?
- న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టి వేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు
- హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పని చేసి ఉండాలి.
  3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?
  1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
  2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
  3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు
- రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమై నది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?
- రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమి స్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సల హాను పాటిస్తారు.

2. గవర్నర్ విచక్షణాధికారాలు?
  1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
  2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
  3) శాసనసభను రద్దుచేయడం
  4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ
- రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
  1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
  2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసననిర్మాణ అధికారాలు ఏవేనా రెండు రాయండి.
  1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయి దా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
  2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామి నేట్ చేస్తాడు.

5. ముఖ్యమంత్రి
- రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
  1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
  3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?
- విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ర్టానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్టంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?
- విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
  3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
  4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్
- శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు
- విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ర్టాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్ర ప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
  2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హ తలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?
  1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
  2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
  3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
  4) 1/12వ వంతు పట్టభద్రులు
  5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?
- జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబి తాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధి కారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి. ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా
- ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబి తాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధి కారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
  ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా
- ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
  ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు
- అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరిం చారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
  ఉదా: అంతరిక్ష యానం.

నేడు ఉత్తమ మహిళా ఉపాధ్యాయుల సన్మానం

పెద్దపల్లి టౌన్ : జిల్లాలో 34 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులును ఎంపిక చేసినట్లు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మీసాల మల్లిక్, ఇమ్మిడిశెట్టి లక్ష్మణ్ ప్రకటనలో తెలిపారు. సావిత్రి బాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఉదయం 10.30కు సన్మానిస్తున్నట్లు పేర్కొన్నారు. వారిలో వెనుగంటి కవిత (ఇన్‌చార్జి ఎంఈఓ ఎలిగేడు), మంజులాదేవి (కటికనపల్లి, ధర్మారం), కే రాగమయి (రంగాపూర్, పెద్దపల్లి), సందెవేన మంజులవాణీ (పెంచికలపేట, కమాన్‌పూర్), మేడి లక్ష్మి(గోదావరిఖని, రామగుండం), డి.సరిత (కాల్వశ్రీరాంపూర్), ఆర్ శ్రీదేవి (రేగడిమద్దికుంట, సుల్తానాబాద్), జె వరలక్ష్మి (రామగుండం), ఆర్ శ్రీకళ (రంగాపూర్, పెద్దపల్లి), బి పద్మ (గంగారం, కాల్వశ్రీరాంపూర్), దీపారాణి (సుల్తానాబాద్), టి కల్పన (దొంగతుర్తి, ధర్మారం), ఎన్ రజితాకుమారి (బేగంపేట, రామగిరి), కే మంజుల(పెద్దపల్లి), బి రాజేశ్వరి (రామగుండం), అర్చన (చందపల్లి, పెద్దపల్లి), వజీదాబేగం (బొంపెల్లి, పెద్దపల్లి), కే కనుకతార (ముంజంపల్లి, పాలకుర్తి), వకుళాదేవి (పేరపల్లి, కమాన్‌పూర్), తాడూరి రజితారాణి(పెద్దపల్లి), డి.లత(బుచ్చయ్యపల్లి, ధర్మారం), విజయలక్ష్మి(ధర్మారం), బి సంధ్య(ర్యాకల్‌దేవపల్లి, ఎలిగేడు), శారద(మొగల్‌పహాడ్, అంతర్గాం), ఎం భాగ్యలక్ష్మి (లంబాడితండ, ధర్మారం), పల్ల పద్మ (దుబ్బపల్లి, సుల్తానాబాద్), కే లలిత(జూలపల్లి, కమాన్‌పూర్), ఎం శైలజా(శుక్రవారంపేట, ముత్తారం), ఎం మంజుల(సూరయ్యపల్లి, మంథని), ఎల్ హారిక(జయ్యారం, పాలకుర్తి), కొంపెల్లి వనిత (జూలపల్లి), రాసూరి పుష్పసలత (ఓదెల), టి జానకిదేవి(దర్గా, పెద్దపల్లి), వి వసుందర(పొట్యాల, అంతర్గాం) ఉన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జెన్‌కో ఉద్యోగులు

రామగుండం రూరల్ : రామగుండం బీ థర్మల్ కేంద్రం జన్‌కో ఉద్యోగులు మంగళవారం మజీద్ కార్నర్ వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం మొత్తం నిరంతరం 24 గంటల విద్యుత్ సరఫరా అందజేస్తున్నందుకు జన్‌కో ఉద్యోగులకు కొత్త సంవత్సరకానుకగా ప్రత్యేక ఇంక్రిమెంట్ అందిస్తున్నట్లు సీఎం ప్రకటించడంపై సంతోషం వ్యక్తం చేశారు. టీఆర్‌వీకేఎస్ రామగుండం శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు టి. కృష్ణమూర్తి, సారయ్య, జహాంగీర్ అహ్మద్, కిరణ్, అమ్మిరెడ్డి, మల్లారెడ్డి, ఇస్మాయిల్, చందు, రహీం, శ్రీను, డి.స్వామి, శ్రీకాంత్, ఇతర యూనియన్ నాయకులు జితేందర్ సింగ్, నర్సింగరావు, మల్లేశ్, ఎండీ స లీం, ఇమాం, షరీఫ్, మద్ది అన్వేశ్ పాల్గొన్నారు.

జాగృతి ఆధ్వర్యంలో..

రామగుండం కార్పొరేషన్ : రామగుండం నగరపాలక సంస్థ 10వ డివిజన్ జనగామ గ్రామంలో తెలంగాణ జాగృతి నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జాగృతి నాయకులు మాట్లాడుతూ.. రైతులకు 24 గంటల కరెంట్ ఇచ్చేలా నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. రైతు కష్టాలు ప్రత్యక్షంగా తెలిసిన సీఎంకు మాత్రమే ఇలాంటి నిర్ణయాలు సాధ్యమని కొనియాడారు. తెలంగాణ జగృతి యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తోకల రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో.. నాయకులు చిట్టబోయిన వేణు, వెనుమాండ్ల శ్రీను, సకినాల ప్రతాప్, మేడ సత్యం, జనగామ సంపత్, కొండాల్, శ్రీకాంత్, శ్రీవాస్తవ్, రైతు సమన్వయ కమిటీ సభ్యులు జువ్వాడి రామారావు, డా.చక్రపాణి, నీలం చంద్రయ్య, కేశవ్ గౌడ్, గనవేని సంపత్, కనుకుంట్ల రమేశ్, బండె వెంకటేశ్, ఐత లక్ష్మయ్య, పెడిద్ద రాజు, జనగామ గట్టయ్య ఉన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న జాగృతి నాయకులు

సమ్మక్క-సారలమ్మకు పూజలు



పూజలు చేస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

సుల్తానాబాద్ రూరల్ : ప్రతి రెండేళ్లకోసారి జరిగే సమక్క–సారలమ్మ జాతరను విజయవంతం చేయాలని సర్పంచ్ క్యాదాసి పద్మ పిలుపునిచ్చారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలోని గుడి బండ వద్ద జరిగే జాతరకు ముందుగానే సమక్క–సారలమ్మలకు పూజాలు చేయడం అనావాయితీ. అందులో భాగంగానే మంగళవారం సమక్క–సారలమ్మలకు కొబ్బరికాయతో పూజాలను చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌక్యారాలు లేకుండా ముమ్మరంగా చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కోట రాంరెడ్డి, క్యాదాసి చంద్రమౌళి, కోట రాజిరెడ్డి, బొంగొని శంకరయ్య, తుమ్మ లక్ష్మినారాయణ, ఉట్కూరి కొంరయ్య, జోంగిని సదయ్యగౌడ్, సంపత్, శ్రీనివాస్, రవి, రాయమల్లులతో పాటు తదితరులు ఉన్నారు.

అథ్లెటిక్స్‌కు విద్యార్థినుల ఎంపిక



విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం ఛాయాదేవి

ధర్మారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న ఎం.అంజలి లాంగ్ జెంప్‌లో, ఎండీ సల్మా 60 మీటర్ల పరుగు పందెంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు అక్టోబర్ 28న పెద్దపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనభర్చారు. వీరు ఈ నెల 8న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారు. కాగా, విద్యార్థినులను మంగళవారం పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం పినుమల్ల ఛాయాదేవి, పీఈటీ టి.సౌజన్య అభినందించారు.

సీఎంను కలిసిన రమేశ్‌చారి



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న రమేశ్

ధర్మారం : మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కేసీఆర్ సేవా దళం రాష్ట్ర సలహాదారుడు కటుకోజ్వల రమేశ్‌చారి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా రమేశ్‌చారి సీఎం కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్‌కు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్

పెద్దపల్లి టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలో నిర్వహిస్తున్న అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థి మహ్మద్ అబ్బార్ మహమూద్ ఎంపికైనాడు. శాతవాహన యూనివర్శిటీ పరిధిలో జరిగిన క్రికెట్ ఎంపిక పోటీల్లో విద్యార్థి ప్రతిభ కనబర్చి, అంతర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికైనాడు. కాగా, విద్యార్థిని కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ మంగళవారం సన్మానించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రావు, నేషనల్ యూత్ ప్రాజెక్ట్ అధ్యక్షుడు యాదవరాజు, అధ్యాపకులు దత్తగౌడ్, సునిల్ ఉన్నారు.



జోరుగా సాగుతున్న నిర్మాణ పనులు

లైన్ క్లియర్

- జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్ట్ భూసేకరణ పూర్తి
- ఫలించిన ప్రజాప్రతినిధులు, అధికారుల కృషి
- అన్నారం, సుందిళ్ల పనులతోపాటు 6,7 ప్యాకేజీలకు భూములు
- మొత్తంగా 2014 ఎకరాల సేకరణ
- 1717ఎకరాల పట్టా, 296ఎకరాల ప్రభుత్వ స్థలాలు
- పనులు మరింత వేగవంతం



అన్నారం పంప్‌హౌస్ పనులు

పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ: తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్ట్ కాళేశ్వరం నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ కార్యక్రమం పూర్తి అయింది. రాష్ట్రంలోని 15జిల్లాలో 18లక్షల 36 వేల ఎకరాల భూములను సాగులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్న విషయం విదితమే. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను అడ్డుకోవడానికి ప్రతి పక్ష పార్టీ ఎన్ని కుట్రలు చేసినా మొక్కవోని ధైర్యంతో ప్రభుత్వం ముందుకు సాగింది. ఇప్పటికే అన్ని రకాల అనుమతులు సాధించిన ప్రభుత్వం నిర్మాణాలకు కావాల్సిన భూసేకరణ విషయంలో సైతం విజయం సాధించింది. ఈ విషయంలో జిల్లా అధికారులు రైతులకు అనుకులంగా చట్ట పరిధిలో భూసేకరణ నిర్వహించారు. రైతులు కోరుకున్న విధంగా న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తూ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా స్టేజీ-1లో జిల్లాలోని అన్నారం పంప్‌హౌస్‌ను మంథని మండల సిరిపురంలో నిర్మిస్తుండగా, సుందిళ్ల బ్యారేజీని రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలో నిర్మిస్తున్నారు. స్టేజీ-2లో భాగంగా ఆరో ప్యాకేజీ, 7వ ప్యాకేజీ పనులు ధర్మారం మండలంలోని నందిమేడారం గ్రామంలో చేపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టిన నిర్మాణాలకు మొత్తం 2014ఎకరాల ఏడు గుంటల భూమి అవసరం అవుతుందని నీటి పారుదల శాఖ అధికారులు అంచనా వేశారు. స్టేజీ-1లో భాగంగా సిరిపురంలో నిర్మిస్తున్న అన్నారం పంప్‌హౌస్‌కు 420 ఎకరాలు, గోదావరిపై సుందిళ్ల గ్రామంలో నిర్మిస్తున్న బ్యారేజీకి 273 ఎకరాల 18గుంటలు, అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్ అంతర్గాం మండలంలోని గోలివాడలో నిర్మిస్తున్న సుందిళ్ల పంప్‌హౌస్ కోసం 569 ఎకరాల 29 గుంటలు, స్టేజీ-2లో ప్యాకేజీ -6, ప్యాకేజీ-7లో 743 ఎకరాల 26 గుంటల భూమి సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ప్రభుత్వ భూమి 296 ఎకరాల 34గుంటలు కాగా, 1717 ఎకరాల 13గుంటల పట్టాభూములు ఉన్నాయి. అన్ని సమస్యలను అందిగమించిన అధికారులు జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టిన స్టేజీ-1, స్టేజీ-2 పనులకు సంబంధించి మొత్తం భూసేకరణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

భూముల వివరాలు..

అన్నారం పంప్‌హౌస్ కోసం 20 ఎకరాల రెండు గుంటల ప్రభుత్వ భూమి, 407 ఎకరాల 17 గుంటల పట్టా భూమి, సుందిళ్ల బ్యారేజీ నిర్మాణం కోసం 39 గుంటల ప్రభుత్వ భూమి, 272ఎకరాల 19గుంటల పట్టా భూమి, సుందిళ్ల పంప్‌హౌస్ కోసం 199 ఎకరాల14 గుంటల ప్రభుత్వ భూమి, 370 ఎకరాల 9గుంటల పట్టా భూమి, ప్యాకేజీ-6, 7లో 76 ఎకరాల 19 గుంటల ప్రభుత్వ భూమి, 667.07ఎకరాల పట్టా భూములను సేకరించారు. భూసేకరణ కార్యక్రమం కొలిక్కి రావడంతో ఇక కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులకు జిల్లాలో అన్ని అడ్డంకులు తొలగినట్లే. ప్రాజెక్ట్ పనుల ప్రగతిని ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా వచ్చి పరిశీలించగా, ఇటీవల నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్ రావు సైతం పరిశీలించారు. భూసేకరణ సైతం పూర్తి కావడంతో ప్రాజెక్ట్ పనులు వేగం పుంజుకోనున్నాయి.

మరణదండన!

- తల్లి చేతిలో సైకో కొడుకు హతం
- తాగివచ్చి నిత్యం వేధింపులు
- మాతృమూర్తితోనూ అసభ్యకరంగా ప్రవర్తన
- తాళలేక రోకలితో మోది హత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ అపూర్వరావు

మంథని, నమస్తే తెలంగాణ: నవమాసాలు మోసి, పేగు తెంచి జీవాన్ని ప్రసాదించిన తల్లి.. కొడుకు పెట్టే బాధలు భరించలేక కన్న పేగునే తుంచేసింది. కనీ.. పెంచి.. పెద్ద చేసిన తన కొడుకు సైకోగా మారి వేధిస్తున్నా తట్టుకున్న ఆమె, అసభ్యకరంగా ప్రవర్తించడంతో సహించలేకపోయింది. రోకలితో మోది హత్య చేసిన ఘటన మంథని పట్టణంలోని ఎరుకల గూడెంలో జరిగింది. రామగుండం ఏసీపీ అపూర్వరావు, మంథని సీఐ నటేశ్ కథనం ప్రకారం.. పట్టణంలోని ఎరుకల గూడెంలో నివాసం ఉండే ఈర్నాల లక్ష్మణ్-రేణుక దంపతులకు ముగ్గురు కూతుర్లు, ఇద్దరు కొడుకులు. వీరిలో చిన్న వాడు ఈర్నాల దినేష్ ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసుకునే సమయంలోనే గంజాయి, మద్యానికి బానిసయ్యాడు. వాటిని కొనేందుకు చిన్నా చితకా దొంగతనాలను చేసేవాడు. ఈ క్రమంలో మంథని, ఇతర పోలీస్ స్టేషన్లలో దినేష్‌పై పలు కేసులు సైతం నమోదయ్యాయి. జులాయిగా తిరిగే దినేష్ నిత్యం డబ్బుల కోసం కుటుంబ సభ్యులతో గొడవలకు దిగుతూ వేధించడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలో గతేడాది తండ్రి లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందడంతో దినేష్ ఆగడాలు మరింతగా పెరిగిపోయాయి. నిత్యం మద్యం, గంజాయి సేవించడం.. ఇంటిలో తల్లితో, ఇతర కుటుంబ సభ్యులతో గొడవలకు దిగడం పరిపాటిగా మారింది. సోమవారం రాత్రి సైతం మద్యానికి డబ్బులు కావాలని తల్లితో గొడవ పడ్డ అతడు, డబ్బులు ఇవ్వగానే మూడు మద్యం సీసాలను తెప్పుకొని తాగాడు. ఆ తర్వాత మరోసారి తల్లితో గొడవకు దిగాడు. ఇంటిలో కూలర్‌ను పగులగొట్టి, ఇతర వస్తువులను ధ్వంసం చేసి చిందరవందరగా పడేశాడు. అనంతరం మద్యం మత్తులో తల్లి రేణుకతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీన్ని సహించని తల్లి ఎంత వారించినా ఆ ప్రయత్నాలను దినేష్ విరమించుకోలేదు. మానవ మృగంగా మీద పడుతున్న కొడుకును పక్కనే ఉన్న రోకలి బండతో తలపై మోదింది. దీంతో దినేష్ అక్కడే కుప్పకూలిపోయాడు. రక్తం మడుగులో పడిపోయిన కొడుకును చూసి ఆ తల్లి గుండెలవిసేలా ఏడ్చింది. విషయాన్ని మంథని పోలీసులకు వివరించింది. దినేష్ సోదరుడు హరీశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మంగళవారం ఉదయం దినేష్ హత్యోదంతం వెలుగు చూడడంతో పట్టణంలోని ప్రజలు తరలివచ్చారు. విషయం తెలుసుకున్న రామగుండం ఏసీపీ అపూర్వరావు సంఘటన స్థలాన్ని సందర్శించి, విచారణ చేపట్టారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పోగొట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.

వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.

మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.

సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.

కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.

తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి

ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.

మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

పల్లెల ప్రగతే ధ్యేయం

- సుందిళ్ల బ్యారేజీ నుంచి చెరువులు, కుంటలు నింపే యత్నం
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- మంథని ఎమ్మెల్యే మధు



నాగారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుట్ట మధు

కమాన్‌పూర్: పల్లెల ప్రగతే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మంథని ఎమ్మెల్యే పుట్ట మధు పేర్కొన్నారు. 'మన ఊరు – మన ఎమ్మెల్యే' రెండో విడత కార్యక్రమం రెండో రోజు మంగళవారం కమాన్‌పూర్ మండలంలోని రాజాపూర్, గుండారం, గొల్లపల్లి, పేరపల్లి, రొంపికుంట, నాగారం, పెంచికల్‌పేట గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లోని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించే బాధ్యత తనదేనని వారికి హామి ఇచ్చారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ప్రజలను ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడారు. సుందిళ్ల బ్యారేజీ నుంచి గోదావరి నీటితో మంథని నియోజకవర్గంలోని చెరువులు, కుంటలను నింపేలా ప్రణాళికను రూపొందించాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. ఎస్సారెస్పీ నుంచి సాగు నీటిని తీసుకవచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూనే.. మరో వైపు అభివృద్ధి కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. మంథని ప్రజలకు మరిన్ని సేవలందించాలనే సంకల్పంతోనే తన తల్లి పేరిట పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరగుతుందన్నారు. మార్చిలో రెండువందల పేద జంటలకు సాముహిక వివాహ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐమాస్ లైట్లను, రొంపికుంట న్నత పాఠశాలలో కిచెన్‌షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పేరపల్లి టీఆర్ఎస్ నాయకుడు ఆకుల రమేశ్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేకల సంపత్‌యాదవ్, గుండారం సర్పంచ్ ఆకుల గట్టయ్య, ఎంపీటీసీ గాదె అనురాధ, రొంపికుంట సర్పంచ్ పులిపాక శారధ, నాగారం సర్పంచ్ సాగి శ్రీధర్‌రావు, పెంచికల్‌పేట సర్పంచ్ సాగంటి లక్ష్మి, కమాన్‌పూర్, రామగిరి టీఆర్ఎస్ మండల అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, పూదరి సత్యనారాయణగౌడ్, నాయకులు దాసరి రాజలింగు, ఇనగంటి రామారావు, పిట్ల గోపాల్, ఇనగంటి భాస్కర్‌రావు, కొట్టే భూమయ్య, పొనగంటి కనకయ్య, గాదె సదయ్య, ఆడెపు రమేశ్, బొల్లపెల్లి శంకర్‌గౌడ్, జంగిలి కుమార్, దామెర సంపత్, పుల్లల కిరణ్, బేతు కుమార్, బూర్గు రాజు, నక్క శంకర్, గుర్రం శంకర్, పెండ్లి నారాయణ, చిందం తిరుపతి, సతీష్, తొగరి నర్సయ్య, బోయిని బాలకృష్ణ, పిడుగు అంజి, కందుల మధుతో పాటు తదితరులు పాల్గొన్నారు.





కల్యాణ లక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే, రాజాపూర్‌లో ప్రజలను సమస్యలు తెలుసుకుంటున్న పుట్ట మధు

'తప్పులుంటే సవరిస్తాం'



మాట్లాడుతున్న తహసీల్దార్ పుష్పలత

ముత్తారం: గతేడాది సెప్టెంబర్ నుంచి డిసెంబర్ 31 వరకు ప్రభుత్వం నిర్వహించిన భూ రికార్డుల ప్రక్షాళనను ముత్తారం మండలంలో పూర్తి చేశామనీ, జనవరి 2 నుంచి 15 తేదీ వరకు మండలంలోని గ్రామాల్లో సభలు నిర్వహించి, ఎదైనా తప్పులు ఉంటే సవరిస్తామని తహసీల్దార్ పుష్పలత తెలిపారు. మండలంలోని కేశనపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. భూ రికార్డుల ప్రక్షాళన రైతుల సహకరంతో పూర్తి చేశామనీ, తమ సిబ్బందికి సహకరించిన గ్రామ సర్పంచులకు, రైతు సమన్వయ సమితి సభ్యులకు, ఎంపీటీసీలకు, గ్రామ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు నిర్వహిస్తున్న గ్రామ సభల్లో రైతులు, రైతు సమన్వయ సమితి సభ్యుల సమక్షంలో కొత్త పహణీని, 1–బీలను గ్రామ పంచాయతీల వద్ద ఉంచుతామన్నారు. రైతులు వాటిని చూసుకొని అక్షేపణలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే విచారణ చేసి సవరణ చేస్తామన్నారు. తప్పులు వస్తే రైతులు ఆందోళన చెందవద్దనీ, సంబంధిత వీఆర్ఓకు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వం సాయమందించాలి



.సమావేశంలో పాల్గొన్న ఫొటో గ్రాఫర్స్

మంథని రూరల్: ఫొటో,విడియో గ్రాఫర్లకు తెలంగాణ ప్రభుత్వం సాయమందించాలని గ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి భాస్కర్ కోరారు. ఈ మేరకు మంగళవారం మంథని అంబేద్కర్ భవన్‌లో జరిగిన జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫొటో, విడియో గ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రాఫర్లకు ఐడీ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్ కుమార్, తూర్పాటి సత్యనారాయణ, సుధీర్ బాబు, వీరస్వామి, కిరణ్ కుమార్, దండ రమేశ్, మెండె వంశీకృష్ణ, బర్ల కుమార్, ఎన్నం దేవేందర్‌తో పాటు పలువురు ఉన్నారు.

తహసీల్దార్‌కు విజ్ఞప్తి

రామగిరి :

తమ అనుమతి లేకుండానే భూములను సింగరేణి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంటూ పంచాయతీ కార్యాలయంలో నోటీసులను అంటించారని బుధవారపేట పంచాయతీ పరిధిలోని రామయ్యపల్లె గ్రామస్తులు డీటీకి వినతిపత్రం ఇచ్చారు. మంగళవారం గ్రామ సభకు వచ్చిన డిప్యూటీ తహసీల్దార్‌ను కలిసి తమ భూములను సింగరేణి అప్పగిస్తూ రికార్డు రూపొందించడంపై వివరణ ఇవ్వలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శంకేసి రవీందర్ మాట్లాడారు. తమకు అధికారులు వెంటనే తగిన న్యాయం చేయాలనీచ లేకపోతే ఆందోళనలు చెస్తామన్నారు.



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

ముత్తారం: తెలంగాణలో రైతులకు 24 గంటల విద్యుత్ అందించి, అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన కేసీఆర్ రైతు బాంధవుడని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విదంగా 24 గంటల విద్యుత్ ఇస్తున్న కేసీఆర్‌కు మండలంలోని రైతుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి పెయ్యాల కుమార్, నాయకులు కట్కూరి రాజిరెడ్డి, పాపారావు, తదితరులు ఉన్నారు.

సుందిళ్ల హుండీ లెక్కింపు

రామగిరి : రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. కాగా రూ. 5,3,810 ఆదాయం వచ్చిందనీ, ఇది పది నెలలకు సంబంధిచినదని ఆలయ కార్యనిర్వహణ అధికారి కే. రాజ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

సాయి ఆలయంలో పౌర్ణమి వేడుకలు



సాయి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

రామగిరి : సెంటినరీకాలనీలోని శ్రీ షిర్డీబాబా ఆలయంలో మంగళవారం పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు సహపంక్తి భోజనలు చేశారు. ఈ వేడకుల్లో ఆర్జీ –3 జీఎం జి. రాజేందర్‌రెడ్డి, డీజీఎం సివిల్ పల్లెర్ల నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ సభ్యులు వనం రాంచందర్‌రావు, ముస్త్యాల శ్రీనివాస్, మూల్మూరి శ్రీనివాస్ ఆలయ కార్యదర్శి అనిల్‌కుమార్, సభ్యులు రామిడి వెంకటేశ్వర్లు, రవీందర్, కాటం సత్యం, ఆధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం



విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

మంథని, నమస్తే తెలంగాణ: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల హాస్టల్‌లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మధు హామీ ఇచ్చారు. సోమవారం రాష్ట్ర ఆర్థిక పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్‌ను విద్యార్థినులు కలిసి తమ హాస్టల్‌ను సందర్శించాలని కోరారు. కాగా మంత్రి ఆదేశాల మేరకు వసతి గృహాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే హాస్టల్‌లో మరో రెండు మరుగుదొడ్ల నిర్మాణాలను చేపడుతామన్నారు. అదే విధంగా హాస్టల్ విద్యార్థులకు ఇంకా అవసరమైన అన్ని వనరులను సమకూర్చుతామని హామీ ఇచ్చారు. కళాశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే దంపతులకు విద్యార్థినులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల వసతి గృహంలో చక్కగా మెనూ నిర్వహిస్తున్నారని తెలిసి వార్డెన్ పంగునూరి వరుణను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట శైలజ, టీఆర్ఎస్ నాయకులు కొండా శంకర్, ఏగోళపు శంకర్‌గౌడ్, అసీఫ్‌ఖాన్, ఖలీల్, ఇర్ఫాన్‌తో పాటు పలువురు ఉన్నారు.

కొండగట్టులో భక్తుల రద్దీ

జగిత్యాల క్రైం: జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం మంగళవారం భక్తులతో రద్దీగా కనిపించింది. భక్తులు పుష్కరిణిలో స్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు నిత్యహారతులు, అభిషేకాలు, సత్యనారాయణ వ్రతాలు ఆచరించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



దర్శనం కోసం బాలురుదీరిన భక్తులు



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతుస్తున్న రాంరెడ్డి

సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన రాంరెడ్డి

మంథని, నమస్తే తెలంగాణ: సీఎం కేసీఆర్‌ను మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, ఆయన తనయుడు టీఆర్ఎస్ నాయకుడు సునీల్‌రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో 2018సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

నెట్‌హౌస్‌లు వస్తున్నయ్..!



- రైతన్నకు మరింత ప్రోత్సాహకంగా ప్రభుత్వం నిర్ణయం
- పాలీహౌస్‌తో పోల్చితే తక్కువ ధరకే అందజేత
- అందుబాటులోకి వస్తే మరింత మందికి ప్రయోజనం
- 2,025 చ.మీ నెట్‌హౌస్‌కు ₹8.50 లక్షలు
- 3965 చ.మీ అయితే ₹ 14.67 లక్షలు
- బీసీలకు 75 శాతం, ఎస్సీ, ఎస్టీల 95 శాతం సబ్సిడీ
- జిల్లాలో ఐదు హెక్టార్ల నెట్‌హౌస్‌ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

కమాన్‌పూర్: రాష్ట్రంలో ఉద్యాన పంటలు సాగు చేసే రైతుల కోసం ప్రభుత్వం మరో తీపి కబురు అందించింది. పాలీహౌస్‌ల మాదిరిగా నెట్‌హౌస్ పథకాన్ని ప్రవేశపెడుతున్నది. ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులను ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన పాలీహౌస్ పథకం ధనిక రైతులకే ఎక్కువగా ఉపయోగపడడం, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ సైతం కొంత మందికే చెందడం, పరిమిత సంఖ్యలో రైతులకు మాత్రమే అందించే అవకాశం ఉండడంతో ఎక్కువ మంది ప్రయోజనం పొందలేక పోతున్నారనే వాదనలూ లేకపోలేదు. ఈ పథకం ద్వారా సన్న, చిన్నకారు రైతులకు ఎలాంటి లాభం కలగడం లేదనే విషయాన్ని ప్రభుత్వం సైతం గుర్తించింది. ఈ క్రమంలో ఎక్కువ సంఖ్యలో రైతులకు అతి తక్కువ ఖర్చుకే ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా నెట్‌హౌస్ పథకంవైపు ప్రభుత్వం మొగ్గు చూపింది. పాలీహౌస్‌ను అమలు చేస్తూనే నెట్‌హౌస్‌ను ప్రోత్సహించాలని భావిస్తున్నది.



మరింత మందికి ప్రోత్సాహం

ఎకరం విస్తీర్ణంలో పాలీహౌస్‌ను ఏర్పాటు చేసుకుంటే ₹ 33.76 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఈ క్రమంలో ప్రభుత్వం కొత్తగా తీసుకువస్తున్న నెట్‌హౌస్‌ను 2,025 చదరపు మీటర్లలో ఏర్పాటు చేసుకుంటే ₹ 8.50 లక్షలు, అదే 3965 చదరపు మీటర్లలో పెట్టుకుంటే ₹14.67 లక్షల ఖర్చు అవుతుంది. ఈ లెక్కన పాలీహౌస్‌కు చదరపు మీటరుకు ₹844 నుంచి ₹890 దాకా ఖర్చవుతుండగా, అదే నెట్‌హౌస్ నిర్మాణానికి చదరపు మీటరుకు ₹ 420, 3965 చదరపు మీటర్ల నిర్మాణానికి ₹370 అవుతున్నది. పాలీహౌస్ కింద పరిమిత సంఖ్యలో రైతులకు మాత్రమే అవకాశం ఉండనుండగా, నెట్‌హౌస్ పథకంలో రెండింతలు ఎక్కువగా అవకాశం దొరుకుతుంది. దీనిపై ఉద్యానవన శాఖ ద్వారా సబ్సిడీ అందిస్తున్నది.

ఇతర రాష్ట్రాలో సత్ఫలితాలు..

నెట్‌హౌస్ పథకం గుజరాత్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో సత్ఫలితాలు ఇస్తున్నది. కూరగాయలు, పండ్లు సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తుండగా, దీనిపై అధ్యయనానికి కొద్దిరోజుల క్రితం రాష్ట్ర ఉద్యానవన శాఖ అధికారులు వెళ్లి పరిశీలించి వచ్చారు. మన రాష్ట్రంలోనూ ఈ పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. పాలీహౌస్‌తో చూస్తే ఎకరం ప్రతిపాదికన యూనిట్లు మంజూరవడంతో తక్కువ మంది రైతులకు అవకాశం ఉండేది. ఖర్చుతో కూడుకున్న పథకం కావడం, ఆర్థికంగా ఉన్న వారు మాత్రమే ఏర్పాటు చేసుకునే అవకాశం ఉండడంతో గడిచిన రెండేళ్లలో జిల్లా పరిధిలో ఆరుగురు మాత్రమే పాలీహౌస్ పెట్టుకున్నారు. ఈ క్రమంలో ఎక్కువ మంది పేద రైతులను ఉద్యాన పంటలవైపు మళ్లించాలనే ఉద్దేశంతో నెట్‌హౌస్‌ను పథకాన్ని తీసుకువచ్చారు. దీనిలో 2,025 (అర ఎకరం)చదరపు మీటర్లు ఒక యూనిట్‌గా పరిగణిస్తున్నారు. ప్రస్తుతం 5 హెక్టార్లలో (12.5 ఎకరాలు) మంజూరు లభించగా, ఒక యూనిట్ నెట్‌హౌస్ ఏర్పాటుకు ₹ 8.50 లక్షలు ఖర్చవుతుంది. ఎస్సీ, ఎస్టీలకు 95 శాతం సబ్సిడీపై బీసీలకు 75 శాతం సబ్సిడీపై అందించనున్నారు. మొదటి ప్రాధాన్యతగా ప్రస్తుతం ఎస్సీ ఎస్టీ రైతులకు ఇవ్వాలని నిర్ణయించారు.

నిర్మాణం ఇలా..

మొదటగా వ్యవసాయక్షేత్రంలో 13 అడుగుల ఎత్తు సిమెంట్ స్తంభాలు పాతి, వాటిపైన జీఐ తీగ అమర్చుతారు. దానిపై పరదాతో పందిరి మాదిరిగా వేస్తారు. నెట్‌హౌస్‌లో ఎనిమిది అడుగుల ఎత్తు వరకు కూరగాయలు, పండ్ల మొక్కలను తీగ మాదిరిగా పెంచుతారు. సొర, కాకర, దొండ, బీరవంటి తీగ జాతి పంటల సాగుతో పాటు వివిధ రకాల పండ్ల సాగుకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు.

ప్రయోజనాలు..!

నెట్‌హౌస్ ఒక నీడనిచ్చే పందిరి వంటిది. ఇది నాలుగు వైపుల ఆగ్రో నెట్‌లతో చేసిన వలల వంటి వాటితో కప్పి ఉంటుంది. అవసరం మేరకు గాలి, సూర్యరశ్మి, తేమ ప్రవేశించే విధంగా నిర్మాణం ఉంటుంది. ఇవి మొక్కల ఎదుగుదలకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తాయి. ఇందులో పందిరి తోటల సాగుతోపాటు ఉద్యానవన పంటలకు సంబంధించిన నారు పెంచుకోవచ్చు. పూల మొక్కలు, గుబురు ఆకులు గల మొక్కలు, ఔషధ, సుగంధ ద్రవ్యాల మొక్కలకు సంబంధిచిన నారునూ పెంచుకునేందుకు ఉపయోగపడుతుంది. అంటు కలిగిన మొక్కలను చీడపీడల నుంచీ రక్షిస్తుంది. వర్మీ కంపోస్టు, వర్మీవాస్‌లాంటిది తయారు చేసుకునేందుకు అనుకూల పరిస్థితులు కల్పిస్తాయి.



దరఖాస్తులు స్వీకరిస్తున్నాం..



ప్రభుత్వ కొత్తగా ప్రవేశపెట్టిన నెట్‌హౌస్ పథకంతోపాటు పాలీహౌస్ యథావిధిగా కొనసాగుతుంది. దీని ద్వారా మరింత ఎక్కువ మంది రైతులకు లబ్ధి కలిగే అవకాశం ఉంది. జిల్లాలో 5 హెక్టార్లలో (12.5 ఎకరాలు) నెట్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతులు రాగా, మొదట ఎస్సీ, ఎస్టీ రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. ఆ తర్వాత బీసీ, జనరల్ రైతుల నుంచి తీసుకుంటాం.

- దేవేందర్‌రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి

ఆరోగ్యానికి గోధుమగడ్డి

దండిగా పోషకాలు ■ రోగ నిరోధక శక్తి పెంపు



గోధుమ గడ్డి రసం విక్రయిస్తున్న మహేశ్

జగిత్యాల టౌన్ : ఉరుకులు పరుగుల జీవనశైలి పుణ్యమా అని కొత్తకొత్త రోగాలు వస్తున్నాయి. తినే తిండిలో సరైన పోషకాలు లేక క్రమంగా మానవశరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గిపోతున్నది. ఈ క్రమంలో రోగ నిరోధక శక్తిని పెంచుకునేందుకు, మెరుగైన ఆరోగ్యం కోసం గోధుమగడ్డి దోహదపడుతుందని పొలాస పరిశోధనా స్థానం ప్రొఫెసర్ మల్లారెడ్డి వివరించారు.

గోధుమ గడ్డిలో ఇవీ పోషకాలు

గోధుమగడ్డిలో 111 రకాల పోషకాలు, 13 రకాల విటమిన్లు, 30 రకాల ఎంజైమ్స్, అమినో ఆసిడ్‌లు ఉన్నాయనీ, 100 గ్రాముల గోధుమగడ్డి రసాన్ని తాగితే 23కిలోల ఆకుకూరలకు సమానమైన శక్తి లభిస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. వీటితో పాటు బీ-12 సెలినియమ్ కూడా ఉంటుందని సూచిస్తున్నాయి.

ఇవీ లాభాలు

గోధుమ గడ్డి రసం తాగితే క్యాన్సర్, పక్షవాతం, నిద్రలేమి, మోకాళ్ల నొప్పులు, ఆయాసం, బహిష్టు సమస్యలు, మధుమేహం, పైల్స్, మూత్ర నాళ సంబంధిత నొప్పి, కడుపులో పుండు, గ్యాస్ నివారణకు తోడ్పతుంది. రక్తంలో చక్కెర శాతం, కొలెస్ట్రాల్, మలబద్ధకం తగ్గుతుంది. ఒత్తిడి, శ్వాస, చెమట సమస్యలను నివారిస్తుంది. రక్తంలో హిమోగ్లోబిన్ పెరిగి, సంతాన సాఫల్యం కగులుతుంది. గోధుమ గడ్డి గుజ్జును పసుపు, పాలతో కలిపి ముఖానికి రాసుకుంటే మచ్చలు, మొటిమలు, తెల్లపొక్కులు, చర్మం పగలడం, నల్లబడడం తగ్గుతుంది. గోధుమ గడ్డిలో పీచు ఉన్న కారణాన మంచి జీర్ణకారిగా పనిచేస్తూ, శరీరం బరువు పెరగడం, తగ్గడాన్ని నివారిస్తుంది. వీటితో పాటు శరీరంలో సహజమైన రోగ నిరోధక వక్తి పెరుగుదలకు ఉపయోగపడుతుంది.



గోధుమ గడ్డిని ట్రేలలో పెంచుతున్న మహేశ్

సాగు చేసి విక్రయిస్తున్నా

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కళాశాల మైదానంలో వాకింగ్ కోసం రోజూ సుమారు 200మంది వస్తున్నారు. వారికి గోధుమ గడ్డి విశిష్టతను తెలియజేస్తున్నా. గోధుమ గడ్డి రసం పరిగడుపున తాగితే కలిగే లాభాల గురించి ఫ్లెక్సీ కూడా పెట్టా. ప్రతి రోజూ వాకింగ్‌కు వచ్చిన వారిలో సుమారు వంద మంది గోధుమ గడ్డి రసం తాగుతున్నారు. గోధుమ గడ్డిని మా ఇంట్లో నేనే స్వయంగా సాగుచేస్తున్నా. ఎలాంటి హానికారక రసాయనాలు లేకుండా మంచి రకం గోధుమలతో గడ్డి పెంచి రసాన్ని అమ్ముతున్నా. గోధుమ గడ్డి రసానికి రోజురోజుకూ జనాధారణ పెరుగుతున్నది.

- మహేశ్, జగిత్యాల

గొర్లకాపరి మృతి

సారంగాపూర్ : మండలంలోని పోతారానికి చెందిన గొర్లకాపరి మ్యాకల రాయలింగు 50 మంగళవారం సాయంత్రం అటవీ ప్రాంతంలో మృతి చెందాడు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాయలింగు ఉదయం ఊరి శివారులో గొర్ల మేపేందుకు వెళ్లి సాయంత్రం ఉన్నట్టుండి కిందపడి చనిపోయాడు. స్థానికులు అతడి భార్య శంకరమ్మకు, సర్పంచ్ బైరి మల్లేశ్‌యాదవ్‌కు తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్‌ఐ రణధీర్ కుమార్, సిబ్బంది చేరుకొని వివరాలు తెలుకున్నారు. రాయలింగు గుండెపోటుతో మృతిచెంది ఉండవచ్చని భావిస్తున్నారు.

అదనపు బాధ్యతలు

మల్యాల : పెగడపల్లి తహసీల్దార్ లక్ష్మారెడ్డికి మల్యాల మండల తహసీల్దార్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. మల్యాల మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీహరి రెడ్డి డిసెంబర్ 31న ఉద్యోగ విరమణ పొందడంతో లక్ష్మారెడ్డికి అదనపు బాధ్యతలిచ్చారు.

టాలీ జీఎస్‌టీలో శిక్షణ

జగిత్యాల లీగల్ : టాలీ జీఎస్‌టీ (టాలీ అకౌంటింగ్ ప్యాకేజీ ద్వారా జీఎస్‌టీ లెక్కించడం) కోర్సులో జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీపాద నరేశ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ యువతకు కార్పొరేట్ ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రత్యేక శిక్షణనిచ్చేందుకు ప్రవేశపెట్టిన టాస్క్ ద్వారా ఈ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. నలంద డిగ్రీ కళాశాల బీకామ్ విద్యార్థుల కోసం ఉపాధి అవకాశాలు ఉన్న టాలీ జీఎస్‌టీ కోర్సును ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి బ్యాచ్ శిక్షణ ఈ నెల 3న ప్రారంభమై మార్చి 12న ముగుస్తుందన్నారు. కరీంనగర్ రోడ్డులోని హోటల్ సితార కాన్ఫరెన్స్ హాలులో కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని బుధవారం ఉదయం 10గంటలకు నిర్వహిస్తామన్నారు.

ఉద్యమ చరితనందించాలి

జగిత్యాల కలెక్టరేట్ : జిల్లా ఉద్యమ చరిత్రను భావి తరాలకు అందించాలని జిల్లా అభివృద్ధి ఫోరం కన్వీనర్ హరి అశోక్ కుమార్ అభిప్రాయపడ్డారు. జిల్లా ఉద్యమ చరిత్ర నిర్మాణంపై టీఎన్జీవోల జిల్లా సంఘ భవనంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిఅశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలు జగిత్యాల కేంద్ర బిందువుగా నడిచాయన్నారు. ఉద్యమాలు, సంఘటనలు, సకల జనుల సమ్మె తదితరాల గురించి అందించాలని మేధావులు, ఉద్యోగులు, సంఘాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఎండీ వకీల్, బోగ శశిధర్, సత్యం, విజేందర్, నాగేందర్ రెడ్డి, విజయ్ స్వామి, విజయ్, విశ్వనాథం, రాజగోపాలాచారి, రాజయ్య, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు ఎంపిక

జగిత్యాల, నమస్తే తెలంగాణ : ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ఈ నెల 3నుంచి జరిగే జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు శాతవాహన యూనివర్సిటీ తరపున స్థానిక ఎస్‌ఎస్‌వీ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సర విద్యార్థి బుర్ర మనోజ్ ఎంపికయ్యాడని కళాశాలల చైర్మన్ ఎం నవీన్ రెడ్డి తెలిపారు. మనోజ్‌ను ప్రిన్సిపాళ్లు మునీందర్ రెడ్డి, సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఏవో శంకరయ్య, ఫిజికల్ డైరెక్టర్లు పీ సురేశ్, అనిల్, అభినందించారు.



అభినందిస్తున్న నవీన్ రెడ్డి

ముగ్గురు యువకులపై లైంగికదాడి ఫిర్యాదు

జగిత్యాల క్రైం : ఓ యువతిపై ముగ్గురు యువకులు లైంగికదాడి చేశారంటూ గ్రామస్తుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జగిత్యాల టౌన్ సీఐ ప్రకాశ్ తెలిపారు. నాలుగు రోజుల క్రితం జగిత్యాల మండలం హస్నాబాద్ శివారుకు యువతీ యువకుడు ఆటోలో వచ్చారనీ, దీన్ని గమనించిన హస్నాబాద్ గ్రామానికి చెందిన బాపురపు వంశీ, నారపల్లి శ్రీనివాస్, కడప రాజు వారిని బెదిరించి యువతిని పొదల్లోకి తీసుకెళ్లి లైంగికదాడి చేశారని హస్నాబాద్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు యువకులపై కేసు నమోదు చేశామన్నారు. హస్నాబాద్‌కు చెందిన ప్రేమ జంటను బెదిరించి, యువతిపై లైంగికదాడి చేయడంతో యువతి బంధువులు ముగ్గురు యువకులను గ్రామంలో చితక బాదడం జిల్లా కేంద్రంలో సంచలనం సృష్టించింది. జగిత్యాల శివారులోని రైల్వే లైను, ఎస్సారెస్పీ కాలువ, మామిడి తోటలకు వచ్చే జంటలను బెదిరిస్తూ వారి నుంచి సొమ్ములు, నగలు దోచుకెళ్తున్నారనీ, యువతులపై లైంగికదాడికి పాల్పడుతున్నారనీ, ఇతరులకు చెబితే పరువు పోతుందనే భయంతో ఫిర్యాదు చేసేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని పలువురు పేర్కొంటున్నారు. ఈ నేపద్యంలో నాలుగు రోజుల క్రితం ఓ యువతిపై హస్నాబాద్‌కు చెందిన ముగ్గురు యువకులు లైంగికదాడి చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు రావడంతో ఇలాంటి ఘటనలు మరిన్ని వెలుగులోకి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

జాతీయ స్థాయి స్నో స్కేటింగ్ పోటీలకు బాలుడి ఎంపిక

సారంగాపూర్ : జాతీయ స్థాయి స్నో స్కేటింగ్ పోటీలకు మండలంలోని లక్ష్మీదేవిపల్లికి చెందిన బట్టు రవినాయక్ కొడుకు ప్రతీక్ ఎంపికయ్యాడు. బాలుడి ఎంపికపై గ్రామస్తులు, అతడి తల్లిదండ్రులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ప్రతీక్ హైదరాబాద్‌లోని శ్రీసాయి సిద్ధార్థ్ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. ప్రతీక్‌కు క్రీడలపై ఆసక్తి ఉండడంతో గమనించిన తండ్రి స్నో స్కేటింగ్‌లో మహ్మద్ ఖదీర్ వద్ద శిక్షణ ఇప్పించాడు. ఈ నెల 4నుంచి 6వరకు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి అండర్ 10 విభాగంలో 500 మీటర్ల కేటగిరీలో ప్రతీక్ ఎంపికయ్యడు. రాష్ట్రం నుంచి ఐదుగురు ఎంపిక కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ప్రతీక్ ఒక్కడే ఎంపికవడం విశేషం.



ప్రతీక్

పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

మల్యాల (కొడిమ్యాల) : కొడిమ్యాల మండలంలోని నమిలకొండలోపంటలను వ్యవసాయ అధికారులు మంగళవారం పరిశీలించారు. చలికాలం కావడంతో వరి నారిమడుల్లో రాత్రిపూట నీరు తీసేసి మరుసటి రోజు ఉదయాన్నే నీరు పెట్టుకోవాలని రైతులకు సూచించారు. నారు మడుల్లో జింకు లోపం నివారణకు గానూ లీటరు నీటికి రెండు గ్రాముల జింకు సల్ఫేట్ ద్రావణాన్ని కలిపి పిచికారీ చేయాలని చెప్పారు. అనంతరం పల్లి, పత్తి పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు కడారి రఘుపతి రెడ్డి, కొమటి లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సూచనిస్తున్న వ్యవసాయాధికారి

యువకుడిపై కేసు

కథలాపూర్ : మండలంలోని గంభీర్‌పూర్‌కు చెందిన చీర్లవంచ ప్రభాకర్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన మహిళ సెల్‌ఫోన్‌కు అసభ్యకరమైన మెస్సేజ్‌లు పంపిస్తూ వేధిస్తుండడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ జాన్‌రెడ్డి మంగళవారం తెలిపారు. అసభ్యక మెస్సేజ్‌లు పంపించొద్దని బాధిత మహిళ, కుటుంబీకులు ప్రభాకర్‌ను హెచ్చరించినా మార్పు రాకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. ప్రభాకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

సాయి ఆలయాల్లో పూజలు

మల్యాల (కొడిమ్యాల) : పౌర్ణమిని పురస్కరించుకొని కొడిమ్యాల, మల్యాల మండల కేంద్రాల్లోని సాయి బాబా ఆలయాల్లో భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. కొత్త సంవత్సరంలో మొదటి పౌర్ణమి కావడంతో భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో చేరుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమం లో అర్చకులు నాగరాజు, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

ఫారూఖీ బదిలీ

మెట్‌పల్లి, నమస్తే తెలంగాణ: మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ పారూఖీ మంగళవారం బదిలీ అయ్యారు. మెట్‌పల్లి సబ్ కలెక్టర్‌గా 2016 డిసెంబర్ 3 నుంచి ఇప్పటి వరకు ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. ఆయనను జీహెచ్ ఎంసీ అడిషనల్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా మెట్‌పల్లి సబ్‌కలెక్టర్‌గా 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణాజిల్లాకు చెందిన గౌతమ్ పోట్రు కొత్తగా బాధ్యతలు తీసుకోనున్నారు.

ఈద్గా స్థలాన్ని కాపాడాలని వినతి

రాయికల్ : రాయికల్‌లో ఈద్గా స్థలం కబ్జాకు గురవుతున్నదనీ, దానిని కాపాడాలని ఎమ్మెల్యే జీవన్ రెడ్డితో కలిసి ముస్లింలు జగిత్యాల ఆర్డీవో నరేందర్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈద్గా స్థలంపై పూర్తి విచారణ చేపట్టి మైనార్టీలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఆరిఫ్ ఖాన్, మోబిన్, శంషీర్, మున్ను, రహీం, సాదిక్, ఖలీల్, షాకీర్, చాంద్, ముర్‌సత్ పాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతి పత్రం ఇస్తున్న ముస్లింలు

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

- క్యాలెండర్ ఆవిష్కరణలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్

కలెక్టరేట్: తెలంగాణ ప్రొహిబిషన్, ఎక్సైజ్ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా మని ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్‌నేత పేర్కొన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ రూ పొందించిన 2018 సంత్సర క్యాలండర్‌ను మంగళవారం ఎక్సైజ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. సం ఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డీ రాజలింగం, బీర్‌పూర్ సత్యనారాయణ మాట్లాడుతూ రిటైర్డ్ ఉ ద్యోగులు సంఘటితంగా సమస్యలను అధిగమించాలని సూచించారు. టీఎన్‌జీవోస్ కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడు సుద్దాల రాజయ్యగౌడ్ మాట్లాడు తూ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎక్సైజ్ ఇన్‌స్పెపెక్టర్లు, కానిస్టేబుళ్ల అసోసియేషన్ నేతలు, రిటైర్డ్ డిప్యూటీ కమిషన ర్లు జగన్ మోహన్, కే మహేశ్‌బాబు, డీ గోపాల్‌రావు, సయ్యద్ మున్వరొద్దీన్,

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మోహన్‌రెడ్డి


నియామక పత్రాన్ని అందుకుంటున్న మోహన్‌రెడ్డి

రాయికల్ : బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా బోడ్గం మోహన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియామక పత్రాన్ని జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు బీ భాస్కర్, నాయకులు మంగళవారం అందజేశారు. మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండలాధ్యక్షుడు తురగ శ్రీధర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఎగువన తోడేస్తున్నరు!

■ ఎస్సారెస్పీ నీటి సరఫరాపై పర్యవేక్షణలోపం
■ కాకతీయ కాలువ వెంట మోటార్ల వినియోగం ■ అక్కడక్కడా నీటి మళ్లింపు
■ నేటికి దిగువ కాలువలకు చేరని నీరు ■ కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల రైతుల్లో ఆందోళన
■ ఎమ్మెల్యేలు మనోహర్‌రెడ్డి, గంగుల అప్రమత్తం
■ విషయం మంత్రి ఈటల దృష్టికి.. ■ సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి


ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

యాసంగి సాగు కోసం ఎస్సారెస్పీ నుంచి విడుదల చేస్తున్న నీటిని ఎగువన నిబంధనలకు విరుద్ధంగా తోడేస్తున్నారు. కొన్నిచోట్ల కాకతీయ కెనాల్‌కు మోటార్లు పెట్టి గుంజేస్తోంటే, మరికొన్ని చోట్ల అక్రమంగా మళ్లిస్తున్నారు. ఫలితంగా దిగువకు నీళ్లు రాక ఈ ప్రాంత రైతులు ఆందోళన చెందుతుండగా, పెద్దపల్లి, కరీంనగర్ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, గంగుల కమలాకర్ అప్రమత్తమయ్యారు. వెంటనే జిల్లా మంత్రి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి, పరిస్థితిని వివరించారు. ఎవరి వాటా వాళ్లకు వచ్చేలా చర్యలు తీసుకోవాలనీ, ఇందుకోసం వెంటనే ఉమ్మడి జిల్లాలోని ఆయకట్టు ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

(కరీంనగర్ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర సర్కారు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి యాసంగి సాగుకు నీళ్లు ఇవ్వాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే గత డిసెంబర్ 25 నుంచి నీటిని విడుదల చేస్తున్నారు. ఎల్‌ఎండీ ఎగువన (0-146 కిలోమీటర్ల వరకు) 4లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు వారబందీ పద్ధతిలో ఏప్రిల్ 16 వరకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించి ఆ దిశగా ఏర్పాట్లు చేశారు. ఇందులో ప్రధానమైంది కాకతీయ కాలువ. ఈ కాలువ ద్వారా నిజామాబాద్, జగిత్యాల జిల్లాలతోపాటు దిగువన ఉన్న కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లోని ఆయకట్టుకు నీరు వెళ్లాల్సి ఉన్నది. కాకతీయ కాలువ సామర్థ్యం 8వేల క్యూసెక్కులు అయినా పలు పరిస్థితులను పరిగణలోకి తీసుకొని 5,500 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. అయితే వదులుతున్న నీటిని ఎగువన ఉన్న నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో ఎక్కడిక్కడ మోటార్లు పెట్టి నీటిని తోడేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఓ గ్రామంలో ఏకంగా కాకతీయ కాలువలోని నీళ్లను భారీ మొత్తంలో మళ్లిస్తున్నారు. దీని వల్ల దిగువకు నీరు రావడం లేదు. దీంతో పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. డిసెంబర్ 25న నీటిని విడుదల చేసినా, నేటికి చివరి కాలువలకు రాలేదు. అలాగే, వచ్చిన చోట్ల చాలా తక్కువగా నీరు రావడంతో ఏమీ చేయలేని పరిస్థితి. ఇప్పటికే చొప్పదండిలో రైతులు నీటికోసం ధర్నా చేశారు.

అప్రమత్తమైన ఎమ్మెల్యేలు..

పరిస్థితిని గుర్తించిన పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అప్రమత్తమయ్యారు. రెండు రోజులుగా అధికారులతో మాట్లాడుతూ పరిస్థితిని వివరించినా, నీరు ఆశించిన మేరకు రావడం లేదు. దీంతో మంగళవారం కూడా ప్రాజెక్టు అధికారులతో మాట్లాడారు. అయినా ఆశించిన ప్రయోజనం కనిపించడం లేదన్న ఉద్దేశంతో ఈ విషయాన్ని జిల్లా మంత్రి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో నీటిని ఇస్తున్నా. ఒక క్రమ పద్ధతిలో చివరి వరకు నీరు వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారనీ, ప్రధానంగా నిర్వహణ, ఆజామాయిషీ లోపం ఉందని వివరించారు. ఈ విధానానికి అడ్డుకట్ట వేయాలనీ, దీనిపై నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావుతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరినట్లుగా ఎమ్మెల్యేలు తెలిపారు. అంతేకాదు, దీనిపై దిగువన ఉన్న ఎమ్మెల్యేలు, ప్రాజెక్టు అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని కోరినట్లుగా తెలిపారు.

ఎవరి నీళ్లు వారికి ఇవ్వాల్సిందే : గంగుల

రైతు ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సారెస్పీ నీటిని కొంత మంది దుర్వినియోగం చేస్తున్నారని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. మంగళవారం రాత్రి 'నమస్తే తెలంగాణ'తో ఆయన మాట్లాడారు. నీటి చౌర్యం జరగకుండా ఉండేందుకు పోలీసులు, రెవెన్యూ వ్యవస్థను ఉపయోగించుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. అన్ని జిల్లాల్లోనూ రైతులున్నారు కాబట్టి నిబంధనల ప్రకారం ఆయా జిల్లాల వారీగా రావాల్సిన నీటిని కింద వరకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈవిషయంలో అధికారుల నిర్వహణ లోపం స్పష్టంగా ఉందన్న ఆయన, వెంటనే రైతులందరికీ సముచిత న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇందులో భాగంగానే మంత్రి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తిమ్మాపూర్/గన్నేరువరం రూరల్: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ శివారులో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. గన్నేరువరం మండలం జంగపెల్లికి చెందిన సిలువేరి తిరుపతి (42) స్థానిక 'శ్రీమణి' పాఠశాల కరస్పాండెంట్‌తోపాటు తనకున్న వాహనం (మహీంద్ర మ్యాజిక్) నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అల్గునూర్ శివారులోని ఓ పత్రికా కార్యాలయంలోంచి దినపత్రికలను తన వాహనంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు తీసుకెళ్తున్నాడు. నుస్తులాపూర్ సమీపంలోని పశువైద్యశాల వద్దకు రాగానే వాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. దీంతో తిరుపతి రెండు కాళ్లు స్టీరింగ్ మధ్యలో ఇరుక్కుపోయి నుజ్జు నుజ్జు అయ్యాయి. సమాచారం అందుకున్న బ్లూకోల్ట్స్ సిబ్బంది, స్థానికులు వచ్చి వాహనంలోంచి బయటికి తీసి చికిత్స కోసం కరీంనగర్‌లోని దవాఖానకు తరలించారు. కొద్ది సేపటికే తిరుపతి మృతిచెందాడు. ఆయనకు భార్య నిర్మల, ముగ్గురు కూతుళ్లు విజయలక్ష్మి, హర్షిత, రూపిణి ఉన్నారు. ఇటీవలే పెద్ద కూతురు వివాహం చేయగా, మిగతా ఇద్దరు చదువుతున్నారు. నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

జంగపెల్లిలో విషాదం

అందరితో కలిసి మెలిసి ఉండే చిలువేరి తిరుపతి మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఆయన మృతికి సంతాపంగా ఉమ్మడి బెజ్జంకి మండలంలోని ప్రైవేట్ పాఠశాలలకు మంగళవారం సెలవు ప్రకటించారు. తిరుపతి అంత్యక్రియలకు గ్రామస్తులు తరలివచ్చారు.

దిశానిర్దేశం

■ బాధ్యతల అనంతరం తొలిసారి జిల్లాకు ఇన్‌చార్జి కలెక్టర్ ఆర్వీ కర్ణన్
■ అధికారులకు సలహాలు, సూచనలు
■ అంకితభావంతో పనిచేయాలని ఉద్యోగులకు హితవు
■ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని హుకుం
■ ఇన్‌చార్జి కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్డీఓలు, ఏఓ


మాట్లాడుతున్న ఆర్వీ కర్ణన్

పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ: ఇన్‌చార్జి కలెక్టర్ ఆర్వీ కర్ణన్ పెద్దపల్లి కలెక్టరేట్‌కు వచ్చారు. మంచిర్యాల కలెక్టర్‌గా ఉన్న ఆయన, ఇటీవలే జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు నియామకంకాగా, మంగళవారం ఉదయం 10:45 గంటలకు పెద్దపల్లికి వచ్చారు. ఆయన రాకను పురస్కరించుకొని జిల్లా అధికారులు, తహసీల్దార్లు, టీఎన్‌జీఓ నాయకులు తరలివచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి, మంథని ఆర్డీఓ పద్మయ్య, పెద్దపల్లి ఆర్డీఓ అశోక్‌కుమార్, కలెక్టరేట్ ఏఓ నాగార్జునతో జిల్లాలోని 14మండలాలకు చెందిన తహసీల్దార్లు, టీఎన్‌జీఓ నాయకులు ఇన్‌చార్జి కలెక్టర్ కర్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా టీఎన్‌జీఓ నాయకులు బొంకూరి శంకర్, రాంకిషన్‌రావుతో పాటు పలువురు తీసుకువచ్చిన కేక్‌ను ఇన్‌చార్జి కలెక్టర్ కట్ చేశారు. అనంతరం అధికారులతో సమావేశమై, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త ఏడాదిలో తొలి పని రోజు పెద్దపల్లిలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల కోసం పని చేయాలనీ, నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించిన ఆయన, ఇదే సమయంలో తమ ఆరోగ్యంతోపాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగంలోకి వచ్చింది ప్రజలకు సేవ చేసేందుకు అనే విషయం మరువద్దన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందినప్పుడే నిజమైన ప్రజాసేవ చేసినట్లుగా భావించాలని పేర్కొన్నారు. వివిధ పనులపై వచ్చే ప్రజలతో అధికారులు మర్యాద పూర్వకంగా వ్యవరించాలనీ, చిరునవ్వుతో స్వాగతించాలనీ, జిల్లాను అభివృద్ధి పథంలోకి నడిపించాలనీ, అధికారులు సమన్వయంతో ముందుకుసాగాలని సూచించారు. ఏ శాఖలోనైనా వసతులు కావాలంటే కల్పిస్తామని చెప్పారు. ఇక్కడ మంథని, పెద్దపల్లి ఆర్డీఓలు పద్మయ్య, అశోక్‌కుమార్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి కలెక్టర్‌ను కలిసిన ఐడీసీ చైర్మన్

పెద్దపల్లి టౌన్: పెద్దపల్లి ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆర్వీ కర్ణన్‌ను ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇన్‌చార్జి కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


ఇన్‌చార్జి కలెక్టర్‌ను కలిసిన ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి

'మధ్యాహ్న' సిబ్బంది వేతనాలు పెంచండి

■ పార్లమెంట్‌లో కరీంనగర్ ఎంపీ వినోద్ కుమార్


మాట్లాడుతున్న ఎంపీ

జగిత్యాల, నమస్తే తెలంగాణ : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న సిబ్బంది వేతనాలు పెంచాలని కరీంనగర్ ఎంపీ వినోద్ కుమార్ కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మంగళవారం 377 నంబరు నోటీసు ద్వారా లోక్‌సభలో ఈ అంశాన్ని ఆయన లేవనెత్తారు. మధ్యాహ్న భోజనం వండి పెడుతుండడంతోనే ప్రభుత్వ పాఠశాలల మనుగడ కొనసాగుతుందని వివరించారు. పాఠశాలలకు వెళ్లే పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. అందుకు నిరంతరం శ్రమిస్తున్న వంట సిబ్బందిని మాత్రం తాత్కాలిక సిబ్బందిగానే పరిగణిస్తూ స్వచ్ఛంద సేవకులుగానే గుర్తిస్తూ ₹వెయ్యి గౌరవ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తుందని తెలిపారు. ధరలు పెరిగిపోయిన ప్రస్తుత రోజుల్లో వారికి సరైన వేతనాన్ని చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా 25 లక్షల మంది మధ్యాహ్న భోజన సిబ్బంది వంట సిబ్బంది ఉన్నారని తెలిపారు. వేతనం పెంచడంతో వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని వివరించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాపూర్ రూరల్: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీ కాలనీలోని ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో ఉచిత శిక్షణ కోర్సుల కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ దత్తాద్రి తెలిపారు. రిఫ్రిజిరేటర్ అండ్ ఎయిర్ కండీషన్ 30రోజులు, కంప్యూటర్ హార్డ్‌వేర్ అండ్ నెట్‌వర్కింగ్ 45రోజుల శిక్షణ కోసం పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు వివరించారు. అలాగే దివ్యాంగులకు వారు ఎంచుకున్న రంగాల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు. అభ్యర్థులు 18-35 ఏళ్ల మధ్య వయసు వారై, తెల్లరేషన్ కార్డు కలిగి, గ్రామీణ ప్రాంతాలకు చెంది, 10వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని వివరించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు 10వ తరగతి మెమో, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్సులు, ఐదు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతులు కల్పిస్తామని తెలిపారు. 99494 48157, 98494 11002లో సంప్రదించాలని కోరారు.

యువతి అదృశ్యం

చిగురుమామిడి: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన తాటిపల్లి మానస(19) అదృశ్యమైనట్లు యువతి తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ తనుగుల సత్యనారాయణ తెలిపారు. గత నెల 23న మానస హైదరాబాద్‌లోని వసతి గృహంలో ఉంటానని ఇంట్లో చెప్పి వెళ్లినట్లు పేర్కొన్నారు. రెండు రోజుల అనంతరం ఆమె సెల్ ఫోన్ స్విచాఫ్ చేసిందనీ, అదే గ్రామానికి చెందిన ఓ యువకుడితో వెళ్లినట్లు అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆర్జీ-1లో మీట్ యువర్ జీఎం



మాట్లాడుతున్న జీఎం

గోదావరిఖని, నమస్తే తెలంగాణ : రామగుండం డివిజన్-1లో మీట్ యువర్ జీఎం కార్యక్రమాన్ని మంగళవారం జీఎం కార్యాలయంలో నిర్వహించారు. జనరల్ మేనేజర్ వి.విజయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో 12 మంది కార్మికులు తమ దరఖాస్తులను అందజేశారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై స్పందించిన జీఎం అక్కడికక్కడే వారి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఆర్జీ-1 ఎస్ఓటూ జీఎం త్యాగరాజు, డీజీఎం (పర్సనల్) హనుమంతరావు, ఏజీఎం (ఈఅండ్ఎం) ఇంజినీరింగ్ ప్రసాదరావు, డీజీఎం (సివిల్) నవీన్, ఏజెంట్ మనోహర్, డీజీఎం (ఏరియా వర్క్‌షాపు) శేషుకుమార్, సీనియర్ పీఓ గంగాధర్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సంక్షేమాధికారులు శ్రీనివాస్, సారంగపాణి, కిరణ్‌కుమార్, యోగేశ్ తదితరులున్నారు.

ఉన్నత ప్రమాణాలతో బోధన

■ డీజీఎం(ప) ఎన్‌వీ రావు ■ ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచన



ఉపాధ్యాయులతో డీజీఎం(ప)

యైటింక్లయిన్ కాలనీ : ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన కొనసాగించాలని డీజీఎం(ప) ఎన్‌వీ రావు ఉపాధ్యాయులకు సూచించారు. సింగరేణి సెక్టార్-3 పాఠశాలలో నెలవారి వార్షిక విద్యా సమావేశం మంగళవారం చేపట్టగా, ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలను సాధించేలా ముందస్తు ప్రణాళికలతో విద్యార్థులను సిద్ధం చేయాలని పిలుపు నిచ్చారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా విద్యాప్రమాణాలు పాటించాలని సూచించారు. సింగరేణిలో సెక్టార్-3 పాఠశాలకు మంచి గుర్తింపు ఉందని అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. సమావేశంలో హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు తదితరులున్నారు.

రాజలింగంకు ఐఎన్టీయూసీ షోకాజ్ నోటీసు

గోదావరిఖని, నమస్తే తెలంగాణ: రామగుండం మున్సిపల్ మాజీ చైర్మన్, ఐఎన్టీయూసీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉపాధ్యక్షుడు బడికెల రాజలింగంకు ఐఎన్టీయూసీ రెండు రాష్ట్రాల కార్యదర్శి ఏ.నర్సింహారావు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఐఎన్టీయూసీలో సీనియర్ నాయకుడిగా ఉన్న రాజలింగం యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా లెటర్ ప్యాడ్‌లు ముద్రించుకొని తనకు సంబంధం లేని పరిశ్రమల్లో యాజమాన్యాలకు లేఖలు రాయడం తాము తీవ్రంగా పరిగణిస్తున్నట్లు షోకాజ్ నోటీసులో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులకు వేతనాల అంశంపై బడికెల రాజలింగం లేఖ రాయడం సరికాదనీ, అధిష్టానం అనుమతి లేకుండా లేఖలు రాయడంపై తాము ఆక్షేపణ వ్యక్తం చేస్తున్నట్లు వివరించారు. షోకాజ్ నోటీసు అందిన 10రోజుల్లో బడికెల రాజలింగం సరైన విధంగా వివరణ ఇవ్వకుంటే చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

విరమణ కార్మికులకు ఘన సన్మానం

యైటింక్లయిన్ కాలనీ : ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3లో పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన కార్మికులను అధికారులు, తోటి కార్మికులు ఘనంగా సన్మానించారు. మంగళవారం కృషి భవన్ ఆవరణలో చేపట్టిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన సీహెచ్ సుధాకర్‌రెడ్డి (హెడ్ఓవర్‌మెన్), మారపెల్లి రాజిరెడ్డి (ఫిట్టర్), మహ్మద్ తాజొద్దీన్ (ఈపీ ఆపరేటర్), కుక్క నారాయణ (ఈపీ ఆపరేటర్), చిరుతల పోశం (జనరల్ మజ్దూర్), కొమ్ము గోపాల్ (జనరల్ మజ్దూర్)ను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ బి.వెంకటయ్య, రక్షణాధికారి ఎం.రాముడు, గుర్తింపు సంఘం నాయకులు ఐలి శ్రీనివాస్, కోల కనుకయ్య, సంక్షేమాధికారి సునిల్‌కుమార్ తదితరులున్నారు.

'సీఓసీ' ఆధ్వర్యంలో శుభాకాంక్షలు



సీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న సీఓసీ నాయకులు

గోదావరిఖని టౌన్: చాంబర్ ఆఫ్ కామర్స్(సీఓసీ) ట్రేడ్ ఆధ్వర్యంలో మంగళవారం రామగుండం కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్, ఏసీపీ అపూర్వరావు, ట్రాఫిక్ ఏసీపీ వెంకటరమణ, వన్ టౌన్ సీఐ గజ్జి కృష్ణ, మేయర్ కొంకటి లక్ష్మీనారాయణను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి బొకేను అందజేశారు. అధ్యక్ష, కార్యదర్శులు రవీంద్రచారి, రామస్వామి, రాజేశ్‌కుమార్ శర్మ, రాజు, తిరుపతి, పవన్‌లాహోఠి, అనిల్‌రెడ్డి, రాంచంద్, శంకర్ ఉన్నారు.

నూతన సంవత్సర వేడుకలు



కేక్ కట్ చేస్తున్న జీఎం

గోదావరిఖని, నమస్తే తెలంగాణ : సింగరేణి సేవాసమితి మహిళల ఆధ్వర్యంలో గోదావరిఖనిలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం డివిజన్-1 జనరల్ మేనేజర్ వి.విజయపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. విఠల్‌నగర్‌లోని గ్రంథాలయంలో చేపట్టిన వేడుకల్లో సేవా సభ్యులు గంగ్ర రేఖ, బడికెల లక్ష్మితోపాటు ఆర్జీ-1 ఎస్ఓటూ జీఎం త్యాగరాజు, డీజీఎం రవి తదితరులున్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల నృత్యాలు విశేషంగా ఆకర్షించాయి.

సిబ్బంది సమయ పాలన పాటించాలి



డిపార్ట్‌మెంట్‌లో తనిఖీ చేస్తున్న జీఎం

శ్రీరాంపూర్: ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని జీఎం సయ్యద్ సుభానీ ఆదేశించారు. జీఎం, డీవైజీఎం చిత్తరంజన్‌కుమార్, ఎస్ఓటూ జీఎం సత్యనారాయణ శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని డిపార్ట్‌మెంటుల కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది వారి సమస్యలు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. కార్యా లయాల మరమ్మతు, వైరింగ్, ఆఫీస్ సుందరీకరణ పనులు వెంటనే చేపట్టాలని జీఎం సివిల్ డీవైజీఎం శ్రీనివాసరావును ఆదేశించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ, ప్రతి అధికారి వారి కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛపక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. కార్యాలయంలో విజిటింగ్ రూం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏజీఎం ఫణికుమార్, పీఎం జీవీ కిరణ్‌కుమార్, డీవైపీఎం తుకారాం, అనిల్‌కుమార్, రాజేశ్వర్‌రావు, ఉదయ్‌మోహన్, ఎస్ఈ రామక్రిష్ణ, టీబీజీకేఎస్ ఫిట్ కార్యదర్శి రాళ్లబండి రాజన్న, సహాయసహాయ కార్యదర్శి సంపత్‌కుమార్, సమ్మయ్య తదితరులున్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియాలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ పురాణం సతీశ్‌కుమార్ హామీ ఇచ్చారు. బెల్లంపల్లి ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీలో మట్టి వెలికి తీసే పనులు నిర్వహిస్తున్న డీబీఎల్ కంపెనీలోని కాంట్రాక్టు కార్మికులను మంగళవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఎమ్మెల్సీ కలిశారు. కాంట్రాక్టు కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంతరం కుమ్రం భీం కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని ఉద్దేశించి మాట్లాడుతూ, కాంట్రాక్టు కార్మికులకు త్వరలో బోనస్, వేతనాల పెంపునకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల కోసం పని చేసే కార్మిక సంఘానికి సీఎం కేసీఆర్ అండగా ఉన్నారన్న సంగతి అందరూ గమనించాలని సూచించారు. డీబీఎల్ కంపెనీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఈ నెల 20న బోనస్ చెల్లించేలా, జీతాలు పెంచేలా యాజమాన్యాన్ని ఒప్పించామన్నారు. లైట్ మోటార్ వెహికిల్ డ్రైవర్ల వేతనాలు త్వరలో పెంచేందుకు హామీ ఇచ్చారని చెప్పారు. ప్రమాదాలు చేశారనే పేరిట ఉద్యోగాల నుంచి తొలగించిన వారికి తొందరలో కొలువులు ఇప్పిస్తామని పేర్కొన్నారు. గతంలో ఇక్కడ నడిచిన డీబీఆర్ కంపెనీలో విధులు నిర్వహించిన వారితోపాటు స్థానికులకు కొత్త ఉద్యోగాలు ఇవ్వాలని సూచిం చామని వివరించారు. స్థానికులకు ఉద్యోగాల విషయంలో అన్యాయం చేస్తే సహించమన్నారు. సమావేశంలో తిర్యాణి జడ్పీ సభ్యురాలు కమల, రెబ్బెన ఎంపీపీ సంజీవ్‌కుమార్ తదితరులున్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

అంతర్గాం: ఎన్టీపీసీ సీఎస్ఆర్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని ముర్మూరులో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మండల పశు వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో 235 పశువులకు చికిత్స, 32 పశువులకు చూడి పరీక్షలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంకటి సుధాకర్, వైస్ ఎంపీపీ కొదురుపాక పవన్, మాజీ సర్పంచ్ గోపు కొంరయ్య, గొర్రెల సంఘం అధ్యక్షుడు రమేశ్, ఎన్టీపీసీ సీఎస్ఆర్ అధికారి విఠల్ తదితరులున్నారు.

మంత్రిని కలిసిన టెక్నికల్ ఉద్యోగులు

సిరిసిల్ల కలెక్టరేట్: తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హామీ ఇచ్చారు. మంగళవారం హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్, బంజారాహిల్స్‌లోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ సిబ్బంది మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్లను మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. టెక్నికల్ ఉద్యోగులకు ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్, ఐబీ, పంచాయతీరాజ్, ఆర్ అండ్‌బీ తదితర శాఖల టెక్నికల్ సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు.

వైభవంగా అయ్యప్ప పడి పూజ



పడి పూజ చేస్తున్న మేయర్



పూజ కార్యక్రమానికి హాజరైన సీఐకి బొకే అందిస్తున్న మేయర్

రామగుండం నగర మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ నివాసంలో మంగళవారం అయ్యప్ప పడి పూజ వైభవంగా నిర్వహించారు. స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అయ్యప్ప నామస్మరణ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులకు భిక్ష చేశారు. కార్యక్రమానికి వన్ టౌన్ సీఐ గజ్జి క్రిష్ణతో పాటు పోలీస్ అధికారులు హాజరయ్యారు.

-రామగుండం కార్పొరేషన్

రామగుండం

ntnews.com ntpdpl.com

నైపుణ్యాల వెలికితీతకే పోటీలు

■ టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దంపేట శంకర్

అంతర్గాం: మహిళల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకే ముగ్గుల పోటీలు నిర్వహించామని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, అభివృద్ధి ఫోరం జిల్లా అధ్యక్షుడు పెద్దంపేట శంకర్ గౌడ్ పేర్కొన్నారు. కుందనపల్లిలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మహిళలను చైతన్యపరిచే కార్యక్రమంలో భాగంగా జిల్లా అభివృద్ధి ఫోరం ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించామని వివరించారు. కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన భేటీ బచావో, భేటీ పడావోను మహిళ తన ముగ్గు ద్వారా, భ్రూణహత్య, వరకట్న వేధింపులు, స్త్రీ వివక్షను చూపే ముగ్గు వేసిన శ్రావణి, పావనిని అభినందించి రూ.1016 అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల సరస్వతి, మైసయ్య, ఉప సర్పంచ్ కావ్య, ఎన్టీపీసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్, మెడికల్ విభాగం జీఎం డ్యాష్, బీ. నర్సయ్య, యాదవరాజు, మేర్గు మల్లయ్య, సింగం సత్తయ్య, తాటికొండ శంకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బహుమతి అందిస్తున్న శంకర్

రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో కాంస్య పతకం

గోదావరిఖని టౌన్: కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో గత నెల 28 నుంచి 31 తేదీ దాకా కరీంనగర్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో గోదావరిఖని విద్యార్థి కాంస్య పతకం సాధించాడు. స్థానిక మార్కండేయ కాలనీలోని రెయిన్ బో పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వినయ్ పోటీలలో పాల్గొని కాంస్య పతకం గెలుపొందాడు. ఈ సందర్భంగా మంగళవారం ఆ పాఠశాల ఆవరణలో వినయ్‌ను పాఠశాల డైరెక్టర్ అమరేందర్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

ఘనంగా సంతు కబీర్ వర్ధంతి

గోదావరిఖని టౌన్: సంతు కబీర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన కబీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంకూరి మధు మాట్లాడుతూ సామాజిక పరివర్తన ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలతో పాటు అన్ని కులాల్లో చైతన్యం తీసుకవచ్చిన గొప్ప వ్యక్తి కబీర్ అని కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు రామస్వామి, మైస రాజేశం, నాగేశ్వరరావు, చంద్రమౌళి, అందె సదానందం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం



వరలక్ష్మి

గోదావరిఖని టౌన్: శివాజీనగర్‌కు చెందిన అనవేని వరలక్ష్మి(55) గుండెపోటుతో మృతి చెందగా, ఆమె నేత్రాల ను భర్త కనకయ్య సదాశయ ఫౌండేషన్ ద్వారా దానం చేశారు. ఈమేరకు వాసవి ఐబ్యాంక్ వారిచే నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు పంపించినట్లు తెలిపారు. భర్త కనకయ్య, అల్లుడు, కూతురు దబ్బెట శంకర్, కవితను పలువురు అభినందించారు.

ఆశ్రమంలో జన్మదిన వేడుకలు



పిల్లల మధ్య వేడుక చేసుకుంటున్న శ్రీనివాస్ దంపతులు

గోదావరిఖని టౌన్: సింగరేణిలో పని చేస్తున్న 8వ కాలనీకి చెందిన మంద శ్రీనివాస్ రెడ్డి, సరిత కొడుకు రవిచందర్ పుట్టిన రోజు సందర్భంగా ఆదరణ నిస్సహాయ పిల్లల ఆశ్రమంలో మంగళవారం పిల్లల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ప్రవీణ్, కిశోర్, సురేందర్‌తోపాటు నిర్వాహకులు లక్ష్మి, కృష్ణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

'దుండగులను శిక్షించాలి'

పెద్దపల్లి టౌన్ : ఓ ప్రార్థన మందిరంలో పుస్తకాలను కాల్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని పాస్ బనే మిల్లత్ స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ మస్రత్ కోరారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని ఓ ప్రార్థన మందిరంలో గుర్తు తెలియని దుండగులు చొరబడి పుస్తకాలు కాల్చారని చెప్పారు. వారిని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, పుస్తకాలను కాల్చిన వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఇక్కడ నాయకులు సయ్యద్ జావీద్, ఎండీ ఫయాజ్, షేక్ జియాఉద్దీన్, హసనుద్దీన్, మహ్మద్ మసూద్, ఎండీ సాజిద్, ఎండీ ఇమ్రాన్ తదితరులున్నారు.



కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న మైనార్టీ నాయకులు

ఆలయ భూములు పరిరక్షించాలి



దీక్షలో కూర్చున్న గ్రామస్తులు

■ రాయదండిలో రిలే నిరాహార దీక్షలు

అంతర్గాం: రాయదండిలోని చిలుకల రామేశ్వరాలయానికి చెందిన ఆలయ భూములను కాపాడాలని గ్రామస్తులు ఆలయం ఆవరణలో రిలే నిరాహార దీక్షలు మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఆలయానికి చెందిన భూములను అర్చకులు ఆక్రమించుకొన్నారంటూ ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డిని దేవాదాయ శాఖ అధికారులు, తహసీల్దార్ హనుమంతరావుకు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు. లేదంటే సమస్య పరిష్కారమయ్యే దాకా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. దీక్షలో మచ్చ రాయమల్లమ్మ, పల్లికొండ లస్మమ్మ, గుమ్ముల నర్సమ్మ, ధర్మాజీ రాజయ్య, కోయిలాల రాజయ్య, గుమ్ముల రాయలింగు, గుమ్ముల రాజయ్య, కొలిపాక భాగ్యలక్ష్మి, గుమ్ముల హన్మంతు, తోకల కుమార్ తదితరులున్నారు.

ఆర్థిక సహాయం

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ : పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంటలో విద్యుదాఘాతంతో మృతి చెందిన ముక్కెర శ్రీనివాస్ కుటుంబాన్ని మంగళవారం టీటీఆర్ ఫౌండేషన్ సభ్యులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ₹రెండు వేల చెక్కును అందజేశారు. ఇక్కడ పిట్ట భాస్కర్, కోల నాగరాజు, సంజీవ్, సందీప్, శ్రీనివాస్, రమేశ్, ఉమేశ్, అనిల్, లలిత్, కుమార్, విజయ్, లచ్చయ్య తదితరులున్నారు.

ప్రమాదవశాత్తూ పత్తి దగ్ధం

సుల్తానాబాద్ రూరల్ : మండలంలోని చిన్నకల్వలలో గుర్రం శ్రీనివాస్ గౌడ్‌కు చెందిన పత్తి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో కాలిపోయింది. మంటలు గమనించిన ఇరుగుపొరుగు వారు వాటిని ఆర్పి, ఇంట్లోని సిలిండర్ పేల కుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ క్రమంలో సుమారు ₹20 వేల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు పేర్కొన్నాడు.

పరామర్శ

కాల్వశ్రీరాంపూర్ : మీర్జంపేట అంగన్‌వాడీ టీచర్ పుష్పాల ప్రేమలత, ఆరెపల్లికి చెందిన కాంటాల మహేందర్, పెగడపల్లికి చెందిన రెడ్డి మల్లమ్మ ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా, బాధిత కుటుంబాలను మంగళవారం ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ పరామర్శించారు. మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు.

సీఐ మహేందర్‌కు బ్లడ్ డోనర్ల సన్మానం



సీఐని సన్మానిస్తున్న బ్లడ్ డోనర్స్ సభ్యులు

గోదావరిఖని టౌన్: గోదావరిఖని వన్ టౌన్‌లో ఎస్ఐగా పని చేసిన మహేందర్‌కు సీఐగా పదోన్నతి రావడంతో స్థానిక బ్లడ్ డోనర్స్ సంస్థ అధ్యక్షుడు కొయ్యాడ దీపక్, సంస్థ వ్యవస్థాపకుడు కనకం గణేశ్ మంగళవారం పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్ మాట్లాడుతూ, జీడీకే బ్లడ్ డోనర్స్ సంస్థ రోగులకు రక్తదానం చేస్తూ వారికి అండగా ఉంటుందన్నారు. సమాజంలో మానవతా దృక్పథంతో చేస్తున్నందున వీరిని అభినందించారు. ఇలాంటి సామాజిక సేవకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు మర్రిశెట్టి సాగర్, అశోక్, రాంబాబు, కమలాకర్, విశ్వకేతన్ తదితరులున్నారు.

విజేతలకు సీపీ అభినందన

గోదావరిఖని టౌన్: సౌత్ ఏషియన్ ఇంటర్నేషనల్ కరాటే కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్-2017 ఢిల్లీలోని ఇండోర్ స్టేడియంలో ఇటీవల చేపట్టిన టోర్నమెంట్‌లో గెలుపొందిన విద్యార్థులను మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్ అభినందించారు. ఈ పోటీల్లో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి సుమారు రెండువేల మంది, గోదావరిఖని నుంచి 10 మంది విద్యార్థులు పాల్గొనగా, ఆరుగురు విద్యార్థులకు రెండు గోల్డ్‌మెడల్స్, రెండు సిల్వర్, మరో రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈమేరకు మాస్టర్ రాజేశంను కూడా సీపీ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న సీపీ

నూతన వంగడాలతో ఎంతో మేలు


వరి గొలుసును పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

- అన్నింటికీ తట్టుకునే విధంగా తయారీ
- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- భారతీయ వరి పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు
- కిష్టంపేటలో సత్యనారాయణ వ్యవసాయ క్షేత్రంలో 19 రకాల విత్తనాల ప్రదర్శన
- త్వరలోనే తెలుగు రాష్ట్రాల్లో పర్యటించనున్నట్లు వెల్లడి

కాల్వశ్రీరాంపూర్ : నూతన వరి వంగడాలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ భారతీయ వరి పరిశోధనాసంస్థ (ఐసీఏఆర్-ఐఐఆర్ఆర్) శాస్త్రవేత్తలు డాక్టర్ షేక్ ఎన్‌మీరా, డాక్టర్ అరుణ్‌కుమార్, డాక్టర్ జయకుమార్, డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కిష్టంపేట గ్రామంలో కొప్పుల సత్యనారాయణ అనే రైతు కొంత కాలంగా నూతన వరి వంగడాలు తయారు చేస్తూ పలురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈ మేరకు మంగళవారం వారు కిష్టంపేటకు వచ్చి సత్యనారాయణతో మాట్లాడారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ జమ్మికుంట కృషి విజ్ఞాణ కేంద్రం సౌజన్యంతో భారతీయ వరి పరిశోధనా సంస్థ, క్షేత్ర స్థాయిలో వరి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. యాసంగిలో వాతావరణ మార్పులు, నేల స్వభావం, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని, ఒకే రైతు పొలంలో 19 రకాల వరివంగడాలను ప్రదర్శించడానికి క్షేత్ర స్థాయిలో ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా అదికదిగుబడినిచ్చి, చీడపీడలను తట్టుకుని, నీటి ఎద్దడిని సైతం తట్టుకుని, చౌడు భూములకు అనుకూలమైన వివిధ రకాల గింజ నాణ్యత కలిగిన వరి వంగడాలను ప్రదర్శించనున్నట్లు చెప్పారు. 105 నుంచి 135 రోజుల పంట కాలానికి సంబంధించిన రకాలను రైతులు, వ్యవసాయ విత్తనాధికారులు చూసి అవగాహన చేసుకునేందుకు ఈ క్షేత్ర ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ 19 రకాల విత్తనాలను కిష్టంపేట కొప్పుల సత్యనారాయణ పంట పొలంలో ప్రదర్శించేందుకు ఇక్కడికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశామన్నారు. క్షేత్ర ప్రదర్శనల ద్వారా రైతులు తమకు కావాల్సిన విత్తనాలను ఎంపిక చేసుకోవడానికి వీలుంటుందన్నారు. అనంతరం విత్తనోత్పత్తి రైతు సత్యనారాయణతో మాట్లాడారు. గతంలో తాను తయారు చేసిన విత్తనాలపై శాస్త్రవేత్తలకు వివరించారు. ఈ ప్రదర్శనలకు అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ పిలిప్పీన్ సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతులు వెంకట్‌రెడ్డి, రాంచంద్రం ఉన్నారు.

జిల్లా కలెక్టర్‌గా శ్రీ దేవసేన

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జేసీగా పని చేసిన అనుభవం

పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ: పెద్దపల్లి కలెక్టర్‌గా శ్రీ దేవసేనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేయగా ప్రస్తుతం జనగాం జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న దేవసేనను పెద్దపల్లి కలెక్టర్‌గా నియమించారు. 2008 బ్యాచ్‌కు చెందిన దేవసేన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జాయింట్ కలెక్టర్‌గా 2016 జూన్‌లో బాధ్యతలు చేపట్టారు. 2016 అక్టోబర్‌లో కొత్తగా జిల్లాల ఏర్పాటు వరకు కరీంనగర్ జాయింట్ కలెక్టర్‌గా పని చేశారు. 2016 అక్టోబర్ 11 నుంచి కొత్త జిల్లాలు ఉనికిలోకి రావడంతో దేవసేనను జనగాం జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. కాగా పెద్దపల్లి ఇన్‌చార్జి కలెక్టర్‌గా ఉన్న ప్రభాకర్ రెడ్డి డిసెంబర్ 31న పదవీ విరమణ పొందడంతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా మంచిర్యాల కలెక్టర్ కర్ణన్‌కు బాధ్యతలు అప్పగించారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా దేవసేనను పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

సీఎంను కలిసిన సోమారపు





ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను మంగళ వారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలిపారు. అనంతరం రాష్ట్ర రవా ణా శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ ఉప ముఖ్య మంత్రి మహమూద్ అలీ, హోం మంత్రి నాయిని, మంత్రి జగదీశ్వర్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి కార్యాలయాల్లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

- రామగుండం కార్పొరేషన్

ఖని దవాఖానలో సినిమా షూటింగ్


చిత్రంలోని సన్నివేశం

ఫెర్టిలైజర్‌సిటీ: గోదావరిఖనిలోని వంద పడకల దవాఖాన ఆవరణలో అసురం అనే చిత్ర షూటింగ్‌ను మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా హీరోయిన్ మధుశ్రీ ద్విచక్ర వాహనంపై ఆస్పత్రికి వచ్చే సన్నివేశాన్ని చిత్రీకరించారు. దీంతో సినిమా షూటింగ్‌ను చూసేందుకు జనం తరలివచ్చారు. గ్రేట్ బాక్స్ క్రియేషన్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రానికి హీరో శ్రీరాం, హీరోయిన్‌గా మధుశ్రీ, దర్శకత్వం రాజన్ గుహ, నిర్మాతగా సతీశ్, డీఓపీగా నాన్ భాషా వ్యవహరిస్తున్నారు. మరో రెండు రోజుల పాటు చిత్ర షూటింగ్‌ను నిర్వహించనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది.

'రెడ్డీస్'లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్: జిల్లా గ్రామీణాభివృద్ధి టీసెర్ప్, ఈజీఎంఎం ఆధ్వర్యంలో డాక్టర్ రెడ్డీస్‌లాబరేటరీలో పనిచేసేందుకు ఆసక్తి గల నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి ఇన్‌చార్జి కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రెడ్డి లాబరేటరీలో ప్రొడక్షన్ డిపార్ట్‌మెంటులో పనిచేసేందుకు 150 మంది సిబ్బంది అవసరముందన్నారు. ఈనెల 5న ఈజీఎంఎం శిక్షణ కేంద్రం ప్రగతినగర్ పెద్దపల్లిలో ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందనీ, ఆసక్తి కల యువకులు బీఎస్సీ కెమిస్ట్రీ పాసై 60 శాతం మార్కులు కలిగి ఉండాలనీ, 18 నుంచి 25 సంవత్సరాలలోపు వయసు గలవారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు సర్టిఫికేట్ల జిరాక్సులతో రావాలని ఇన్‌చార్జి కలెక్టర్ సూచించారు.